తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
జ్రో॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
గురువారం
2 జూలై 2026
పేజీలు - 8

# ములుగులో ఉచిత కుట్టుమిషన్ శిక్షణ

- సీతక్క ఆదేశాలతో వెనుకబడిన మహిళలకు స్వయం ఉపాధి మార్గం
- ఫీజు లేకుండా కుట్టుమిషన్ శిక్షణ, సర్టిఫికెట్లతో మహిళల జీవితాల్లో వెలుగు
- మదర్ సొసైటీతో కలిసి ములుగులో మహిళలకు ఉచిత శిక్షణ



**ములుగు ప్రతినిధి, జులై 01(జనంసాక్షి) :** మంత్రి సీతక్క ఆదేశాల మేరకు ములుగు జిల్లాలో వెనుకబడిన మహిళల ఆర్థిక సాధికారత కోసం ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఎవరిపైనా ఆధారపడకుండా, తమ కుటుంబాలను తామే పోషించుకునేలా మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఈ శిక్షణకు ఎలాంటి ఫీజు వసూలు చేయడం లేదు, శిక్షణ పూర్తయిన అనంతరం మహిళలకు సర్టిఫికెట్లు అందజేసి, వారి జీవితాల్లో ఆనందం నింపేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. రేగ కళ్యాణి మార్కెట్ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు భాగ్య అక్క, అనిత మల్లురి, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షురాలు సుగ్యాల పుష్పావతి మరియు శ్రీ మల్లూరు హిమాచల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ సురేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మదర్ ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వ్యవస్థాపకురాలు సంధ్య రెడ్డి స్వయంగా పాల్గొన్నారు. ములుగు జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున మహిళలకు శిక్షణ ఇప్పించి, వారిని స్వయం ఉపాధి పొందేలా చేసే బాధ్యత తమదేనని సంధ్య రెడ్డి స్పష్టం చేశారు. మంత్రి సీతక్క కి ఇచ్చిన మాట ప్రకారం ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లి, మిగతా 10లో..

# విద్యావకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**లక్షెట్టిపేట, జూలై 1 (జనం సాక్షి) :** లక్షెట్టిపేట మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి నిర్మాణంలో ఉన్న భోజనశాల, అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. వంటశాలను సందర్శించి విద్యార్థులకు సకాలంలో మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని, ఆహారం తయారీకి తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యావసర సరుకులను వినియోగించాలని సూచించారు. అనంతరం లక్షెట్టిపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో దండేపల్లి, లక్షెట్టిపేట మండలాల పరిధిలోని గ్రామపంచాయతీల కార్యదర్శులు, బూత్ స్థాయి అధికారులు, వాలంటీర్లకు ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి దండేపల్లి మండల తహసిల్దార్ రోహిత్ దేశ్ పాండే, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్, లక్షెట్టిపేట మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా తయారీలో ముసాయిదా జాబితా రూపకల్పన ముఖ్యమని తెలిపారు. ఆర్టికల్ 326 ప్రకారం 18 సంవత్సరాలు నిండిన ప్రతి భారతీయ పౌరుడికి ఓటు హక్కు కల్పించే విధంగా ఓటరు జాబితాలో వివరాలు నమోదు చేయాలని తెలిపారు. సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా 2002 సంవత్సరంలో ఓటు హక్కు కలిగిన వారి కుటుంబ సభ్యులను అనుసంధానం చేస్తూ ప్రస్తుత సవరణ ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో 72 శాతం అనుసంధాన ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. నూతన ఓటరు నమోదు కొరకు ఫారం 6 తో పాటు డిక్లరేషన్ తీసుకుని ఓటు నమోదు చేయవచ్చని, ఓటు తొలగింపు, 2 అంతకంటే ఎక్కువ ఎపిక్ కార్డులు కలిగిన వారు ఒకే కార్డు ఉండేలా చూడాలని తెలిపారు. ఆన్లైన్ లో సైతం ఎన్యుమరేషన్ ఫారం నింపవచ్చని తెలిపారు. ఓటర్లకు అందించిన ఎన్యుమరేషన్ ఫారం నింపేందుకు బూత్ స్థాయి ఏజెంట్లు, వాలంటీర్లు, యువత, చదువుకున్న వారు సహాయం అందించాలని, ఒకరు ఒక ఓటరు గుర్తింపు కార్డు మాత్రమే కలిగి ఉండేలా క్షేత్రస్థాయిలో అధికారులు కృషి చేయాలని తెలిపారు. మరణించిన, గ్రామం వదిలి వెళ్ళిన, 2 మించి ఓటరు కార్డులు కలిగిన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాలు నింపిన తరువాత సేకరించి బి ఎల్ ఓ యాప్ లో డిజిటలైజేషన్ చేయాలని సూచించారు. జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను వేగవంతం చేయాలని, నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారులు, జి.పి.ఓ. లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మికులు లేని ములుగు జిల్లాను నిర్మిద్దాం

- బాల కార్మిక వ్యవస్థను ప్రోత్సహిస్తే కఠినచర్యలు చర్యలు
- జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్



**ములుగు,జూలై01(జనం సాక్షి):** బుధవారం రోజున జిల్లా ఎస్పీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సమన్వయ శాఖల తో ఆపరేషన్ ముస్కాన్ - 12 సమన్వయ సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకాన్ మాట్లాడుతూ బాల్యం ఎంతో అమూల్యమైనది అని,వారంతా ఈ దేశ భవిష్యత్తు, వారికి ఉన్న వివిధ సమస్యల మూలంగా వారి ఎదుగుదలను కోల్పోవద్దనే ఉద్దేశ్యంతోనే ఈ ఆపరేషన్ ముస్కాన్ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సరైన అతి సున్నితమైన బాల్యానికి,వారి హక్కుల పరిరక్షణకు భరోసా ఇవ్వాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉన్నదని అన్నారు.బాలల హక్కుల పరిరక్షణ కోసం అంతా అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. జిల్లాలో 80 కి పైగా ఉన్న గుత్తికోయ ఆవాస గ్రామాల్లో డ్రాప్ అవుట్ పిల్లలను గుర్తించి వారిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని అన్నారు. ఆపరేషన్ ముస్కాన్ -12భాగంగా స్పెషల్ డ్రైవ్ లో పాల్గొని వారందరినీ ఎప్పటికప్పుడు ఫాలో అప్ చేస్తూ వారి స్థితిగతుల ఆధారంగా వారికి అవసరమైన సహకారం అందించాలని ఆపరేషన్ ముస్కాన్ జిల్లా ఇంచార్జి గారికి సూచించారు.బాల కార్మిక వ్యవస్థను ప్రోత్సహిస్తే కఠినచర్యలు చర్యలు తప్పవని, జిల్లాను బాలకార్మిక రహితంగా తీర్చిదిద్దడంలో ప్రతీ ఒక్కరూ వంతు పాత్ర వహించాలని పిలుపునిచ్చారు.అనంతరం కార్యక్రమానికి సభాధ్యక్షత వహించినటువంటి జిల్లా సంక్షేమాధికారి ఈపి ప్రేమలత మాట్లాడుతూ గత ఆపరేషన్ ముస్కాన్ ఉద్దేశ్యాలను, ముందున్న లక్ష్యాలను గూర్చి వివరించారు. ముస్కాన్ విధులకు కేటాయించబడిన సిబ్బంది ఈ జులై 1వ తేదీ నుండి జులై 31వ తేదీ వరకు సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని అన్నారు.ఈ ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా నెల రోజుల పాటు వివిధ కేటగిరీలకు చెందిన చిన్నారులను ముఖ్యంగా తప్పిపోయిన బాలలు, అక్రమ రవాణాకు గురవుతున్న బాలలు,బాల కార్మికులు, డ్రాప్ అవుట్ అయిన బాలలు, వివిధ వేధింపులకు గురవుతున్న బాలలు సంరక్షించడం జరుగుతుందని తెలిపారు. మనం రక్షిస్తున్న చిన్నారులకు మన వల్ల మంచి చక్కని జీవితం ఉంటుందనే భరోసా కలిగేలా పని చేయాలని సిబ్బందికి సూచించారు.అనంతరం ఈ కార్యక్రమానికి జిల్లా ఇంచార్జ్ గా వ్యవహరించిన డిఎస్పి కిషోర్ మాట్లాడుతూ, జిల్లాలో ములుగు డ ఏటూరునాగారం పోలీస్ సబ్ డివిజన్ల వారీగా ఈ స్పెషల్ డ్రైవ్ ను క్షేత్ర స్థాయిలో అన్ని విభాగాలు ఎంతో సమన్వయంతో నిర్వహించాలని అన్నారు.అనంతరంఫీల్డ్ లో రెస్క్యూ చేసిన పిల్లలను పనిలో పెట్టుకున్నవారిపై చట్టపరంగా కేసులు పెట్టాలని అన్నారు.గుత్తికోయ ఆవాస గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి అక్కడ పిల్లలు డ్రాప్ అవుట్ కాకుండా అందరూ బడికి వెళ్లేలా చూడాలని సూచించారు. అనంతరం జిల్లా కార్మిక అధికారి వినోద మాట్లాడుతూ బాల కార్మిక నిషేధం మరియు క్రమబద్ధీకరణ సవరణ చట్టం 2016 ప్రకారం హానికరం కాని, హానికరం అయిన పనులను గూర్చి వివరించారు.14 సం.లోపు వయస్సున్న పిల్లలు ఏ పని చేయరాదని,14 నుండి 18 సం.ల వయస్సున్న పిల్లలు హానికరమైన పనులు చేయరాదని తెలిపారు. బాల కార్మికులను గుర్తించినప్పుడు తప్పనిసరిగా సరైన ఆధారాలు సేకరించాలని టీం సభ్యులకు సూచించారు.మైనర్ పిల్లలు ట్రాక్టర్ డ్రైవింగ్ లో ఉండకుండా చూడాలని, అలా ఉంటే వారిని రెస్క్యూ చేయాలని సూచించారు.ఈ సీజన్లో ఎక్కువగా డ్రాప్ అవుట్ పిల్లలు ఉండే అవకాశం ఉన్నందున తప్పకుండా వారిని తిరిగి తప్పకుండా మిగతా 10లో..



# స్టేషన్ ఘన్పూర్ మున్సిపాలిటీని అన్ని విధాలా అభివృద్ధి చేస్తా

- స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
- వర్షాకాలం నేపథ్యంలో కమిషనర్ తో పాటు ప్రతి ఉద్యోగి అందుబాటులో ఉండాలి
- కౌన్సిలర్లు వార్డులలో తిరిగి సమస్యలు తెలుసుకోవాలి
- ప్రతీ నెల 1వ తేదీన పారిశుధ్య కార్మికులకు జీతాలు చెల్లించాలి

**స్టేషన్ ఘన్పూర్ , జూలై 01 ( జనం సాక్షి ) :** రానున్న రెండు ఏళ్లలో స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీని అన్నివిధాల అభివృద్ధి చేసి మున్సిపాలి టీ రూపు రేఖలు మార్చేస్తానని మాజీ ఉపముఖ్య మంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వెల్లడించారు. స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిప ల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ 4వ సాధారణ సర్వ సభ్య సమావేశానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో ఎజెండా లో పేర్కొన్న అంశాలపై కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులతో కూలంకుశం గా చర్చించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో మిగతా 10లో..

# ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వెనక్కి తగ్గేది లేదు

**• సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు • హనుమకొండ కలెక్టరేట్ ఎదుట వామపక్షాల పికెటింగ్**

**హనుమకొండ ప్రతినిధి జులై 1 (జనం సాక్షి) :** పేదల కోసం భూ పోరాటాలను తీవ్రతరం చేస్తామని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. సిపిఐ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట వామపక్షాలు భారీ పికెటింగ్ నిర్వహించారు. ఉదయం 9 గంటలకే కలెక్టరేట్ కు చేరుకున్న వామపక్షాల నాయకులు, కార్యకర్తలు అధికారులను, సిబ్బందిని కలెక్టరేట్ లోనికి వెళ్లకుండా అడ్డుకున్నారు. ఉదయం నుంచే పికెటింగ్ నిర్వహించడం ప్రధాన రోడ్డు పైనే వాహనాలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ పేదల ఇళ్ళ స్థలాల సాధన కోసం ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని అన్నారు. ఇళ్ళ స్థలాలకు పట్టాలు సాధించే వరకు ప్రభుత్వం, అధికారులు ఎన్ని అడ్డంకులు సృష్టించినా వెనకడుగు వేసే ప్రసక్తే లేదని అన్నారు. ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్ మాఫియా, కబ్జాదారుల నుండి కాపాడి, ఆ భూములను పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ భూములను పరిరక్షించేది రాష్ట్రంలో వామపక్షాలేనని అన్నారు. భూకబ్జాదారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల నుండి ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా భూ పోరాటాలను నిర్వహిస్తున్నామని అన్నారు. అనంతరం పికెటింగ్ నిర్వహిస్తున్న వామపక్షాల నాయకులను సుబేదారి పోలీసులు అరెస్టు చేశారు. నాయకుల అరెస్టును అడ్డుకునేందుకు ప్రయత్నించగా వామపక్ష పార్టీల కార్యకర్తలకు, పోలీసులకు మధ్య తీవ్ర తోపులాట, ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఈ సందర్భంగా



తక్కళ్లపల్లి శ్రీనివాసరావుతో సహా వామపక్షాల నాయకులను అరెస్టు చేసి సుబేదారి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం, ఎంసిపిఐ జిల్లా కార్యదర్శులు కర్రె బిక్షపతి, జి. ప్రభాకర్ రెడ్డి, ఎన్ రెడ్డి హంసారెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మంద సదాలక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి,మద్దెల ఎల్లేష్,నాయకులు కర్రె లక్ష్మణ్, ఎన్. అశోక్ స్టాలిన్, ఏదునూరి వెంకట్రాజం, కొట్టెపాక రవి, వేల్పుల సారంగపాణి, బత్తిని సదానందం, జక్కు రాజు గౌడ్, ఏశబోయిన శ్రీనివాస్, ఎన్. రాజమౌళి, సిపిఎం జిల్లా నాయకులు రాగుల రమేష్, బొట్ల చక్రపాణి, వీరన్న, టి. ఉప్పలయ్య, మంద సంపత్,గుమ్మడి రాములు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ సొసైటీలో ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలు

**హనుమకొండ ప్రతినిధి జూలై 1 (జనం సాక్షి) :** జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ భవన్‌లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా కలెక్టర్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ అధ్యక్షురాలు చాహత్ బాజ్‌పాయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ మరియు రెడ్ క్రాస్ పాలకవర్గ సభ్యులు ప్రముఖ వైద్యుడు, భారతరత్న డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ జయంతి-వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ మాట్లాడుతూ, డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ సేవలు ప్రతి వైద్యునికి ఆదర్శప్రాయమని, ప్రజారోగ్య పరిరక్షణలో వైద్యులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించడంతో పాటు ప్రజారోగ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో వైద్యులు తమ సేవలను కొనసాగించాలని ఆకాంక్షించారు, జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా జిల్లాలోని వైద్యులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజారోగ్య పరిరక్షణలో వారి సేవలు మరింత విస్తరించాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.ఈ సందర్భంగా డాక్టర్స్ డే పురస్కరించుకుని హనుమకొండ డీఎం ఒ హెచ్ఓ డా. ఎస్.డి. రాంకుమార్, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డా. పి. విజయచందర్ రెడ్డి, జిల్లా పాలకవర్గ సభ్యులు డా. కె. సుధాకర్ రెడ్డి, డా. మాగంటి శేషుమాధవ్, ఆర్థోపెడిక్ సర్జన్ డా. పి. కాళీప్రసాద్ రావు, ఐఎంఏ అధ్యక్షులు డా. మన్మోహన్ రాజు,




ఐఎంఏ ప్రెసిడెంట్ ఎలెక్ట్ మరియు వరంగల్ క్లబ్ కార్యదర్శి డా. పి. ప్రవీణ్, తానా అధ్యక్షులు డా. దిలీప్ కుమార్, వరంగల్ క్లబ్ కోశాధికారి డా. పి. సుదీర్ కుమార్ , పిల్లల వైద్య నిపుణులు డా. బైరి లక్ష్మీనారాయణ, రెడ్ క్రాస్ వైద్యులు డా. జె. కిషన్ రావు, డా. టి. మదన్ మోహన్ రావు, డా. మొహమ్మద్ తహర్ మసూద్‌లను జిల్లా కలెక్టర్ మరియు రెడ్ క్రాస్ పాలకవర్గ సభ్యులు శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరు వేణుగోపాల్, డా. మాగంటి శేషుమాధవ్, డా. కె. సుధాకర్ రెడ్డి, రెడ్ క్రాస్ సిబ్బంది వైద్యులు పాల్గొన్నారు.

# మాతా, శిశు ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు పెంచాలి

## జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ టౌన్ , జూలై 01,( జనంసాక్షి)** ప్రభుత్వ మాతా, శిశు ఆసుపత్రిలో సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా వైద్యాధికారులను ఆదేశించారు. బుధవారం ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన, వివిధ విభాగాలను పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రిలో 24 గంటలూ వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని, అవసరమైన పరీక్షలు, మందులు ఉచితంగా అందించాలని సూచించారు. చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వసతులు, సేవలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో విశ్వాసం పెంచేలా మెరుగైన వైద్య సేవలు అందించాలని, సీసీ



కెమెరాలు నిరంతరం పనిచేసేలా చూడడంతో పాటు నవజాత శిశువుల సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో ఆసుపత్రి పర్యవేక్షకులు సరోజ, అధికారులు గోపాల్ సింగ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్స్ డే సందర్భంగా వైద్య అధ్యాపకులకు సన్మానం



**మహబూబాబాద్ ప్రతినిధి, జూలై 1 (జనం సాక్షి):** జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా తెలంగాణ స్టేట్ మెడికో పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ చారి, రాష్ట్ర నాయకులు నాగేందర్ పిలుపు మేరకు మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మహమ్మద్ దావుద్, శ్రీపాల్, రంజిత్ కుమార్లు మహబూబాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలను సందర్శించి, వైద్య విద్య, ప్రజారోగ్య సేవల అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లకు శాలువాలు కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య పరిరక్షణతో పాటు భవిష్యత్ వైద్యులను తీర్చిదిద్దడంలో వైద్య అధ్యాపకుల సేవలు అమూల్యమైనవని కొనియాడారు. సమాజానికి అంకితభావంతో సేవలందిస్తున్న ప్రతి వైద్యుడికి డాక్టర్స్ డే సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల అధ్యాపకులు, తెలంగాణ స్టేట్ మెడికో పేరెంట్స్ అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పుల్లూరి రామయ్యపల్లిలో 4 కోట్ల అభివృద్ధి పనులు

**• ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.**

**• గ్రామంలో వైభవంగా భూలక్ష్మి విగ్రహ ప్రతిష్టాపన.**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** పుల్లూరి రామయ్యపల్లిలో 4 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టినట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పుల్లూరి రామయ్యపల్లి వార్డులో బుధవారం జరిగిన భూలక్ష్మి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, పద్మ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యక్రమానికి హాజరైన భక్తులకు, గ్రామ ప్రజలకు పేరుపేరునా శుభాకాంక్షలు తెలిపారు. భూలక్ష్మి అమ్మవారి ఆశీస్సులు పుల్లూరి రామయ్యపల్లి వార్డు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, సాంస్కృతిక విలువలను పెంపొందిస్తాయని ఎమ్మెల్యే అన్నారు. గ్రామ ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో జీవించాలని అమ్మవారిని ప్రార్థించారు. అనంతరం ప్రత్యేక పూజల్లో పాల్గొని భక్తులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. పుల్లూరి రామయ్యపల్లి గ్రామంలో సుమారు నాలుగు కోట్ల రూపాయలతో పెద్దమ్మతల్లి దేవాలయం, లక్ష్మీదేవి దేవాలయం, అంతర్గత రోడ్లు, వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఆయన వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, స్థానిక వార్డు కౌన్సిలర్ పుల్లూరి మంజుల మాధవరావు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కేజీబీవీ పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసిన తాసిల్దార్

**సారంగాపూర్, జూలై 1(జనం సాక్షి)** సారంగాపూర్ మండలంలోని జాం కేజీబీవీ పాఠశాలలో బుధవారం ఎమ్మార్వో విజయ కాంతారావు హాస్టల్ కిచెన్‌ను తనిఖీ చేసి, ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రతను పరిశీలించడం జరిగింది.



అలాగే స్టాక్ రిజిస్టర్లు, అందుబాటులో ఉన్న నిత్యావసర వస్తువులు ఇతర నిల్వలను తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందేలా హాస్టల్ సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని సంబంధిత అధికారులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అన్నపూర్ణ, గ్రామ జిపిఓ రమేష్ పాల్గొన్నారు.

## నమ్మకంతో గెలిపించారు నాణ్యతతో పనుల చేస్తున్నాం

### ఉప సర్పంచ్ సప్పిడి సంజన రెడ్డి



**గోవిందరావుపేట. జులై (జనం సాక్షి ). 01.07.26.** ప్రజలు ఎంతో నమ్మకంతో గెలిపించారు అందుకే నాణ్యమైన పనులను చేస్తున్నామని ఉప సర్పంచ్ సప్పిడి సంజన రెడ్డి. అన్నారు. బుధవారం పసర పంచాయతీలోని ఎనిమిదవ వార్డులో బురద కాకుండా మొరం మట్టి పనులు పూర్తి చేయించారు. ఈ సందర్భంగా సంజన రెడ్డి మీడియాతో మాట్లాడారు. వార్డులో వచ్చి దాన్ని చినుకులకు బురద కాకుండా ఉండాలని జాకరం ప్రాంతం నుండి ట్రిప్పర్ల ద్వారా మొరం మట్టి తెప్పించి, తిరిగి జెసిబి ద్వారా ట్రాక్టర్లలో లోడ్ చేయించి వీధులలో ఊహించి డోజర్ ద్వారా పరచడం జరిగిందని అన్నారు. పనులు నాసిరకంగా ఉండకూడదని ఖర్చు ఎక్కువైనా వెనకాడకుండా క్వాలిటీ కోసం తాపత్రయపడ్డామని అన్నారు. వార్డులో ఉప సర్పంచ్ చేయించిన మొరం పనులు సంతృప్తిని ఇస్తున్నాయని వార్డు ప్రజలు అంటున్నారు. ఎలాంటి బురద భయం కాకుండా నీట్‌గా ఉన్నాయని తెలుపుతున్నారు. కానీ మరికొందరు వార్డు సభ్యులు స్థానిక మొరం మట్టి తోలించడంతో ఇబ్బందులు పడుతున్నారని గగ్గోలు పెడుతున్నారు.

## మహిళలకు స్వయం ఉపాధి భరోసా

### ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం




**మంగపేట, జూలై01(జనంసాక్షి)** రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క మార్గదర్శకత్వంలో, మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకుని, కుటుంబ పోషణలో స్వయంశక్తితో ఎదగాలనే లక్ష్యంతో ములుగు జిల్లా వ్యాప్తంగా ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరుగుతుందని 'మదర్ ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ' వ్యవస్థాపకురాలు సంధ్య రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ భాగ్య, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు అనిత, మల్లూరు హేమాచల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ సురేష్ లు ముఖ్య అతిథులుగా హాజరై శిక్షణను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా 'మదర్ ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ' వ్యవస్థాపకురాలు సంధ్య రెడ్డి మాట్లాడుతూ.. మంత్రి సీతక్క ఆశయాలకు అనుగుణంగా, నిరుపేద మహిళల జీవితాల్లో వెలుగులు నింపడానికి మేము కట్టుబడి ఉన్నాము అని అన్నారు. ఈ ఉచిత కుట్టుమిషన్ శిక్షణలో ఎటువంటి ఫీజు లేకుండా మహిళలకు కుట్టుపనిలో శిక్షణనిస్తూ, వారికి సర్టిఫికెట్లు అందించి, సొంతంగా ఉపాధి పొందేలా చేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. ములుగు జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి, మహిళలు ఎవరి మీద ఆధారపడకుండా సొంతంగా బతికేలా తీర్చిదిద్దుతామని సీతక్కకు మాట ఇవ్వడం జరిగింది అని ఆ మాటను నిలబెట్టుకుంటూ, ప్రతి అడుగులోనూ మహిళలకు అండగా ఉంటాము" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం మహిళల్లో ఎంతో ఉత్సాహాన్ని నింపింది. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు ఆర్థిక స్వేచ్ఛను పొంది, గౌరవప్రదమైన జీవనాన్ని గడపడానికి ఈ శిక్షణ కేంద్రం ఒక గొప్ప వేదికగా నిలవనుంది అని అన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**గూడూరు,జులై01(జనంసాక్షి):** ఇటీవల గూడూరు మండలం భూపతిపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గెల్లే రాజాబాబు మృతి చెందగా బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,గ్రామ పెద్దలు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు రూ,, 37000వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటికి పెద్ద దిక్కును కోల్పోవడం చాలా బాధాకరమని,కుటుంబ సభ్యులను అన్ని విధాలుగా ఆడుకుంటామని, అధైర్య పడవద్దని భరోసాను కల్పించారు. ఈకార్యక్రమంలో పెద్దకాసు కుమారస్వామి,సర్పంచ్ భూక్య హేమనాయక్,ధరం సోత్ బాలు నాయక్, కందుకూరి బ్రహ్మచారి అరుణ, ఐలి ఈరన్న,ఐలి కృష్ణ,అయిలీ సురేందర్, బొబ్బల మల్లయ్య,బొమ్మ గాని దుర్గయ్య,టి రాఘవరెడ్డి, కోడిదల సంపత్,జక్కుల రాజు,బండి రాజు,మన్నెం లక్ష్మణ్,రాగి రమేష్,డాక్టర్ యాదగిరి,జక్కుల యాకయ్య,కుందారపు మల్లేష్,జక్కుల కుమారస్వామి,తాడిపత్రి యాదగిరి,చిన్నాల రవి, మామిళ్ళ కుమార్ స్వామి,నాయకులు, కార్యకర్తలు,గ్రామ పెద్దలు కలసి వారికి ఆర్థిక సహాయం అందజేశారు.

## బాధిత కుటుంబాలకు అండగా నిలిచిన బడే నాగజ్యోతి



**మంగపేట, జూలై 01(జనంసాక్షి)** మండలంలోని వివిధ గ్రామాల్లో కష్టాల్లో ఉన్న కుటుంబాలను బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి పరామర్శించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇల్లు పూర్తిగా నిలువ నీడ లేకుండా కూలిపోయిన తోకల లక్ష్మయ్య కుటుంబాన్ని నాగజ్యోతి పరిశీలించారు. అనంతరం బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పి, తన వంతుగా ఆర్థిక సహాయాన్ని అందించారు. అనంతరం నర్సాపూర్ బోర్ గ్రామంలోని సావిత్రి గత కొంత కాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతుండగా వారి నివాసానికి వెళ్ళి సావిత్రిని పరామర్శించి కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ.. కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా ఉండటమే తమ బాధ్యత అని, పార్టీ తరపున ఎల్లప్పుడూ ప్రజల పక్షాన పోరాడుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ, గుండేటి రాజుయాదవ్, నూతిలకంటి ముకుందం, కోరం సంతోష్, చల్లగురుగుల తిరుపతి, బుట్టో, పంజాల సత్యం, రావుల రమణ, మూగల రమేష్, మన్నేం వెంకటేశ్వర్లు, పూసల కనకం, ఇల్లందుల సాంబయ్య, కొమరం చంటి, ఓదెలు సుధీర్ బాబు, రాకేష్, మంచాల నాగేందర్, రఘు, నాగవెంకట్ కృష్ణ, గోపి, చింత సంతోష్, బిల్లటి భాస్కర్, బట్టు నర్సింహారావు, కొమరం సిద్దు, గౌని రమేష్, ముప్పారపు సందీప్, సుంకోజు ప్రశాంత్, మూగల రాము, జాడి కృష్ణ, లంజపెల్లి లక్ష్మి నారాయణ, చెన్నూరి రాజేష్, అరవింద్, సోషల్ మీడియా వారియర్స్ బీసా సాంబయ్య, గుడివాడ శ్రీహరి, అంకిత్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లూరు హేమాచలుడిని దర్శించుకున్న ప్రముఖులు



**మంగపేట, జూలై01(జనంసాక్షి)** ములుగు జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మల్లూరు శ్రీహేమాచల లక్ష్మీ నృసింహస్వామి వారిని బుధవారం పలువురు ప్రముఖులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్శనలో మదర్ ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ వ్యవస్థాపకురాలు సంధ్యారెడ్డి, ములుగు జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఏటూరునాగారం బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు భాగ్య హేమాచలుడిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన అతిథులకు అర్చకులు ఆలయ సంప్రదాయం ప్రకారం ఘనస్వాగతం పలికారు. అనంతరం గర్భాలయంలో ప్రముఖుల పేరుతో ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు భక్తులకు స్వామి వారి విశిష్టతను వివరించారు. పూజల అనంతరం స్వామి వారి ఆశీర్వచనం అందజేసి, తీర్థ ప్రసాదాలు, శేషవస్త్రాలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ మాజీ చైర్మన్ యర్రంగారి సురేష్, డైరెక్టర్ పాయం అనిత, ఆలయ అర్చకులు ముక్కామల రాజశేఖర్ శర్మ, కారంపూడి పవనాకుమారాచార్యులు, ఏడునూతుల ఈశ్వరాచంద్ రామానుజన్ శర్మ, ముక్కామల వెంకటనారాయణ శర్మ, అనిపెద్ది రాజీవ్ నాగశర్మ, ఆలయ సిబ్బంది సీతారాములు, శేషు, అజయ్, నవీన్, పుల్లయ్య, నరేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ



**లక్షెట్టిపేట జూలై 01 జనం సాక్షి** గుమ్మడి రాజలింగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో పోతపెల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వాటర్ బాటిళ్లు, స్కూల్ బ్యాగులు, ఇతర విద్యా క్రీడా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు గుమ్మడి కిరణ్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల పేద విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందించడం ద్వారా వారి చదువుకు ప్రోత్సాహం అందించడమే ఫౌండేషన్ లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నైనాల , లక్ష్మి శంకరయ్య, ఉపసర్పంచ్ భూపెల్లి మల్లేష్, మాజీ సర్పంచ్ పురుషోత్తం చరణ్ పవన్ స్కూల్ మేడమ్ సంధ్యారాణి పాల్గొన్నారు తదితరులు పాల్గొని విద్యార్థులకు సామగ్రిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు ఫౌండేషన్ సేవలను అభినందిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని గ్రామాల్లో నిర్వహించాలని ఆకాంక్షించారు.

## రక్తదానం చేయండి ప్రాణదాతలుగా నిలవండి

- 28వ సారి రక్తదానం చేసిన పోలేపల్లి రంజిత్ రెడ్డి




**స్టేషన్ ఘన్‌పూర్, జూలై 01 ( జనం సాక్షి ) :** ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిల వాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పోలేపల్లి రంజిత్ రెడ్డి అన్నారు. జాతీయ వైద్యుల దినోత్స వం, వరల్డ్ బ్లడ్ డోనర్ డే పురస్కరించుకొని హనుమకొండలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో చిల్పూర్ మండలంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పోలెపల్లి రంజిత్ రెడ్డి 28 సార్లు రక్తదానం చేసి తన మానవ త్వాన్ని చాటుకున్నారు. 28 వ సారి రక్తదానం చేసిన పోలెపల్లి రంజిత్ రెడ్డిని గ్రామ, మండల ప్రజలు అభినందించారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలి

- ఈనెల1నుండి 31 వరకు బహిరంగ సభలు, ర్యాలీలకు ముందస్తు అనుమతి తప్పనిసరి
- జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు
- మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**మావల (జనంసాక్షి):** జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, అవాంఛనీయ సంఘటనల నివారణ కోసం ఈనెల 1 నుంచి 31వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఈ మేరకు బుధవారం పోలీసు ప్రధాన కార్యాలయం నుంచి ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉండడంతో డీఎస్పీ, అంతకంటే పైస్థాయి అధికారుల నుంచి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ప్రజా సమావేశాలు, బహిరంగ సభలు, ర్యాలీలు, ఊరేగింపులు, ధర్నాలు, పెద్ద సంఖ్యలో ప్రజలు గుమికూడే కార్యక్రమాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. అలాగే నిషేధిత ఆయుధాలు, కత్తులు, కర్రలు, దుడ్డు కర్రలు, తుపాకులు, పేలుడు పదార్థాలు, నేరాలకు ప్రేరేపించే ఇతర వస్తువులను వెంట తీసుకెళ్లడం నిషేధమని తెలిపారు. ప్రజా జీవనానికి అంతరాయం కలిగించే కార్యక్రమాలు, అధిక శబ్దం వచ్చే డీజేలు, లౌడ్స్పీకర్లు, ప్రచార రథాలు, మైకులు తదితర శబ్ద పరికరాలను వినియోగించాలంటే సంబంధిత అధికారుల అనుమతి తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. చట్టబద్ధంగా జారీ చేసిన ఈ ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై 30 పోలీస్ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ఏదైనా కార్యక్రమం నిర్వహించాలనుకుంటే ముందస్తుగా దరఖాస్తు చేసుకుని సంబంధిత అధికారుల అనుమతి పొందాలని సూచించారు. ప్రజలు శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని పిలుపును ఇచ్చారు. ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించాలని కోరారు.

# గ్రామాలలో సర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు



**మహా ముత్తారం జులై 1( జనం సాక్షి)** సర్ ప్రక్రియను గ్రామాలలో మహాముత్తారం మరియు యామన్‌పల్లి లో కొనసాగుతున్న ప్రక్రియను వేగవంతం చేయాలని కార్యక్రమంలో పాల్గొని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు అన్నారు. బుధవారం మండల కేంద్రం మరియు యామన్ పల్లి గ్రామాలలో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటర్ల నమోదు, ధృవీకరణ, మార్పులు, చేర్పులు, ఫారాల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా విధుల్లో ఉన్న బిఎల్ఓతో మాట్లాడి మహాముత్తారం మరియు యామన్‌పల్లి లో ఇప్పటివరకు పూర్తైన మ్యాపింగ్‌లు, అన్‌మ్యాపింగ్ నమోదులు, పెండింగ్ దరఖాస్తులు, వాటి పరిష్కార చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ బి ఎల్ ఓ తో మాట్లాడి బూత్ పరిధిలో జరుగుతున్న ఇంటింటి సర్వే, ఓటర్ల వివరాల ధృవీకరణ, మ్యాపింగ్ ప్రక్రియపై ఆరా తీశారు. అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడి మహాముత్తారం మండలంలోని అన్ని గ్రామాల్లో కొనసాగుతున్న సర్ కార్యక్రమం పురోగతిని సమీక్షించారు. ప్రతి గ్రామంలో మ్యాపింగ్, అన్‌మ్యాపింగ్, ఫారాల స్వీకరణ, ఇంటింటి సర్వే ప్రక్రియలు వేగవంతంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి తప్పిదం కాకుండా డి ఎల్ వో లు, సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. సర్ కార్యక్రమంలో ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించి ప్రజలకు సమాధానం ఇవ్వాలని తెలిపారు. ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ప్రజలు కూడా ఈ కార్యక్రమానికి పూర్తి సహకారం అందించి తమ ఓటరు వివరాలను పరిశీలించుకుని అవసరమైన మార్పులు, చేర్పులు, సవరణలు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచుల ఫోరం అధ్యక్షులు కొండ గొర్ల బాపు మాట్లాడుతూ ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూలస్తంభం. ప్రతి అర్హుడైన పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా ప్రభుత్వం చేపట్టిన సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత. అధికారులు, బిఎల్ఓలు, బిఎల్ఏలు సమన్వయంతో పనిచేసి ఈ ప్రక్రియను నిర్ణీత గడువులో పూర్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పక్కల సడవలి,సర్ ప్రక్రియ ఐదు మండలాల ఇన్చార్జ్ ఇఆర్వో ఎర్రవెల్లి విలాసరావు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కొండ గొర్ల బాపు, మాజీ జెడ్పీటిసి లింగమళ్ల శారద,దుర్గయ్య, మహిళా మండల అధ్యక్షురాలు ధరమ్ సోత్ సుజాత, మాజీ కోఆప్షన్ మెంబర్ నజీర్ ఖాన్,మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గడ్డం రాజబాబు, రామోజీ. మండల ప్రచార కమిటీ కార్యదర్శి చకినాల రాజు,సర్ మహా ముత్తారం మండల, సూపర్వైజర్లు మోతుకూరు రవి, మారుపాక రాజేంద్రప్రసాద్,సూపర్వైజర్ సాగర్, మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ దండు శ్రీనివాస్, డిఎల్ఓ లు, లింగమల శ్యామల, మండల రాజు, భద్రమ్మ, బి ఎల్ ఏ లు లింగం మల్ల రాజయ్య,హత్కర్ రాకేష్, రూబీన్ నాయక్, మంతెన వెంకటేష్, యామన్ పల్లి, సర్పంచ్ అట్టెం రమేష్,ఉప సర్పంచ్ తలారి అఖిల్, స్తంభంపల్లి( పి,పి)మాజీ సర్పంచ్ జాడి రాజయ్య, నిమ్మగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు దన్ సింగ్ నాయక్,వార్డు మెంబర్ పంగా దేవేందర్, నాయకులు తాటి లచ్చయ్య గౌడ్, మారగోని బాపు, లింగమల మల్లేష్, వేముల రఘు, దాసరి స్వామి, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులు దేవుళ్లతో సమానం

## డాక్టర్స్ డే వేడుకల్లో ఎమ్మెల్యే జీఎస్సార్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** సమాజానికి వైద్యులు అందించే సేవలు అమూల్యమైనవని, వైద్యులు ప్రాణాలు కాపాడే దేవుళ్లతో సమానమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలం చెల్పూర్ శివారులోని మెడికల్ కాలేజీలో బుధవారం డాక్టర్స్ డే సందర్భంగా మెడికో పేరెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం వైద్యులు నిరంతరం అంకితభావంతో పనిచేస్తూ మానవాళికి విశేష సేవలు అందిస్తున్నారని కొనియాడారు. వైద్య వృత్తి అత్యంత గౌరవప్రదమైనదని పేర్కొన్నారు. భవిష్యత్తులో వైద్య విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు సేవా దృక్పథంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అనంతరం మెడికో పేరెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల అధ్యాపకులు, వైద్యులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# భైంసా గ్రీవెన్స్ డేకు విశేష స్పందన..

- ప్రజల వద్దకే పోలీసు సేవలు..
- జిల్లా ఎస్పీ జానకి షర్మిల




**భైంసా , జూలై 01,( జనంసాక్షి)** ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించారు. భైంసా సబ్‌డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల సమస్యలను ఓపికగా విన్న ఎస్పీ, ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి చట్టబద్ధంగా, నిర్ణీత గడువులో పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. ఫిర్యాదుదారుల సమక్షంలోనే పోలీస్ స్టేషన్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, ప్రతి కేసుపై వ్యక్తిగత పర్యవేక్షణతో చర్యలు తీసుకోవాలని సూచించారు. కుటుంబ వివాదాలకు సంబంధించిన ఫిర్యాదులపై షీ టీం కౌన్సిలింగ్ నిర్వహించగా, పరస్పర అవగాహనతో కొన్ని కుటుంబాలు తిరిగి కలిశాయి. అలాగే గత గ్రీవెన్స్ డేల్లో అందిన పెండింగ్ ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక సమీక్ష నిర్వహించిన ఎస్పీ, బాధితులకు పారదర్శకంగా న్యాయం జరిగేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రజలకు సత్వర, పారదర్శక, నాణ్యమైన పోలీసు సేవలు అందించడమే నిర్మల్ పోలీసుల ప్రధాన లక్ష్యమని ఎస్పీ పేర్కొన్నారు.

# కార్మికుల సమస్యలపై నిరసన



**కాసిపేట జూలై 1 (జనం సాక్షి )** మందమర్రి ఏరియాలోని కాసిపేట ఒకటవ, రెండవ గనులపై బుధవారం కార్మికుల సమస్యలపై, జేఏసీ ఆధ్వర్యంలో, నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. పెండింగ్ లో ఉన్న కార్మికుల సమస్యలుపై గేట్ మీటింగ్ నిర్వహించి, ఒకటవ రెండవ గనుల మేనేజర్ లకు సతీష్, రమేష్ లకు వినతి పత్రాలు అందించారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని, జెబి సిసి ఎల్ 12వ వేతన ఒప్పందం తక్షణమే ప్రారంభించాలని కోరారు . సింగరేణి కార్మికులకు మెడికల్ బోర్డు నిర్వహించాలని, మరియు ఇతర కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈకార్యక్రమంలో బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్,ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఏఐటీయూసీ పిట్ కార్యదర్శులు మీనుగు లక్ష్మీనారాయణ, గొల్ల శ్రీనివాస్, కే నర్సయ్య, బొద్దుల వెంకటేష్,వర్క్ ఇన్స్పెక్టర్ జంజీరాల రంజిత్, షిఫ్ట్ ఇంచార్జ్, చోడ లింగయ్య. ఆడేపు రవీందర్, ఐ ఎన్ టి యు సి నాయకులు పిట్టలు శివ, రాజ్ కుమార్, క్లర్క్ రాజన్న, హెచ్ఎంఎస్ పిట్ కార్యదర్శి ప్రీత్ పాల సింగ్, టీబీజీకేఎస్ పిట్ కార్యదర్శి బైరీ శంకర్, తోకలు రమేశ్ మరియు నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

# మీసేవ కేంద్రాలు ఏర్పాటుకు మళ్ళీ నోటిఫికేషన్

**నిర్మల్ జూలై 1 ,జనం సాక్షి :** జిల్లాలో నూతన మీసేవ కేంద్రాలకు తాజాగా మళ్ళీ నోటిఫికేషన్ విడుదల చేశారు. పెంబి మండలంలోని పెంబి,మందపల్లి గ్రామాల్లో కొత్తగా మీసేవ కేంద్రాలు ఏర్పాటు అధికారికంగా నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ కేంద్రాలకు జూలై 6వరకు దరఖాస్తులకు అవకాశం కల్పించారు. పాత అభ్యర్థులలో ఆందోళన గత నాలుగు సంవత్సరాల క్రితం ఖానాపూర్ నియోజకవర్గంలో ఖానాపూర్ ,పెంబి,దస్తూరాబాద్,కడెంమండలాల్లో కలిపి 8నూతన మీసేవ కేంద్రాలకు డిగ్రీ, కంప్యూటర్ పరిజ్ఞానం,స్థానిక మండలం,వెయ్యి రూపాయల రుసుం లాంటి అర్హతలతో నోటిఫికేషన్ జారీ చేశారు. వీటికోసం అభ్యర్థులు వెయ్యి రూపాయలతో డీడీలు తీసి మండల కార్యాలయాల్లో దరఖాస్తులు సమర్పించారు .అభ్యర్థులకు రాత పరీక్ష నిర్వహించి 1:2 పద్ధతితో ముఖాముఖి పరీక్షలు కూడా నిర్వహించారు. ఇప్పటి వరకు కూడా తుది ఫలితాలు వెల్లడించలేదు. అప్పటి నుండి ఇప్పటి వరకు అభ్యర్థులు అయోమయంలో ఉన్నారని, ఎన్నోసార్లు సంబంధిత అధికారులకు కలిసిన ఫలితాలు వెల్లడించలేదు. ఇప్పుడు పాత నోటిఫికేషన్ రద్దుచేసి తిరిగి అవే కేంద్రాలకు మళ్ళీ కొత్త నోటిఫికేషన్ ఇవ్వడం ఏంటని అభ్యర్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎందుకొరకు పాత నోటిఫికేషన్ రద్దు చేశారో అధికారులు వెల్లడించక పోవడంపై ఏదైనా రాజకీయ కోణం దాగి ఉందా అని ప్రజల్లో చర్చకు దారితీస్తుంది. గతంలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల పరిస్థితి ఏంటని అభ్యర్థులు వాపోతున్నారు. ఇప్పటికైనా పాత కలెక్టర్ చొరవ తీసుకొని ప్రస్తుత నోటిఫికేషన్ రద్దుచేసి గత నోటిఫికేషన్ అనుసరించి ఫలితాలు ప్రకటించి అభ్యర్థులకు మీసేవ కేంద్రాలు అప్పగించాలని కోరుతున్నారు.

# వైద్యులు దైవంతో సమానం

## లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఠాకూర్ ఉమ్రావ్ సింగ్



**తాండూర్ జూలై 01(జనం సాక్షి)** మంచిర్యాల జిల్లా :తాండూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఝాన్సీ రాణిని తాండూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు ఠాకూర్ ఉమ్రావ్ సింగ్ మాట్లాడుతూ.. సమాజంలో రోగుల ప్రాణాలు కాపాడే వైద్యులు దైవంతో సమానమని కొనియాడారు. జూలై 1న మనం జరుపుకునే జాతీయ వైద్యుల దినోత్సవం భారతదేశంలో గొప్ప వైద్యులు మరియు పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి అయిన డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ జయంతి మరియు వర్ధంతి జ్ఞాపకార్థంగా ప్రతి సంవత్సరం నేటి రోజున వైద్యుల దినోత్సవంగా జరుపుకుంటాము. మన జీవితంలో డాక్టర్లు భూమిపై నడిచే దేవుళ్లు ప్రాణం పోసేది భగవంతుడైతే, ఆ ప్రాణాన్ని కాపాడేది వైద్యుడే. అందుకే సమాజంలో వైద్యులను దేవుడితో సమానంగా చూస్తారు.పగలు, రాత్రి అనే తేడా లేకుండా, తమ కుటుంబాలను సైతం పక్కన పెట్టి రోగుల ప్రాణాలు కాపాడటమే ధ్యేయంగా వారు పనిచేస్తారు.వైద్య వృత్తి అనేది కేవలం ఒక ఉద్యోగం కాదు, అది ఒక పవిత్రమైన బాధ్యత. రోగుల పట్ల వారు చూపే సహనం, ప్రేమ సగం జబ్బును నయం చేస్తాయి.అలాంటి నిరంతర శ్రామికులకు, సమాజ రక్షకులకు మనం ఇవ్వగలిగిన అతిపెద్ద బహుమతి గౌరవం మరియు కృతజ్ఞత. ఈ మంచి సందర్భంలో మన ప్రాణాలను రక్షించే ప్రతి ఒక్క వైద్యునికి హృదయపూర్వక ధన్యవాదాలు అన్నారు ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఠాకూర్ ఉమ్రావ్ సింగ్ సాంబమూర్తి ఉపాధ్యక్షులు రాంచందర్ మాజి అధ్యక్షులు రాజయ్య, రామచందర్, చంద్రు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# తాండూర్‌లో ఇంటింటి ఓటర్ సర్వే



**తాండూర్, జూలై 01(జనం సాక్షి)** ఎన్నికల సంఘం ప్రవేశపెట్టిన ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని తాండూర్ కేంద్రంలోఎమ్మెల్యే గడ్డం వినోద్ మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రత్యేక ఓటరు జాబితా ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఓటరు ఇంటికి వెళ్ళి ఎస్ఐఆర్ ఫారం నింపే ప్రక్రియ వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ పెద్దబోయిన శంకర్,తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ నవీన్ పటేల్ ,మైనార్టీ నాయకులు జావిద్ హుస్సేన్ ,గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుగా "పోగు శ్రీనివాస్"

**పాలకుర్తి, జూన్ 30(జనంసాక్షి)** పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా మండలంలోని తీగారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచు పోగు శ్రీనివాస్ ను టీపీసీసీ అధ్యక్షుడు మహేష్కుమార్ గౌడ్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా మండల పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి కృషి చేసిన టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డిలకు



ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రైతు ఆత్మహత్య కుటుంబానికి రూ.50 వేల విలువైన మేకల పంపిణీ

**మహదేవపూర్ :జూలై 1 (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం చంద్రుపల్లి గ్రామానికి చెందిన కౌలు రైతు గోమాస ధర్మయ్య కుటుంబానికి రూరల్ డెవలప్మెంట్ సర్వీసు సొసైటీ ఆధ్వర్యంలో రూ.50 వేల విలువైన మేకలను అందించి ఉపాధి కల్పించారు.ధర్మయ్యకు ఒక ఎకరం స్వంత భూమి ఉండగా, మరో మూడు ఎకరాలను కౌలుకు తీసుకుని ఒక ఎకరంలో పత్తి, రెండు ఎకరాల్లో వరి పంట సాగు చేశారు. అయితే అధిక వర్షాల కారణంగా పంటలు పూర్తిగా దెబ్బతిని ఆశించిన దిగుబడి రాకపోవడంతో, సాగు కోసం చేసిన సుమారు రూ.5 లక్షల అప్పులు తీర్చలేక తీవ్ర మనోవేదనకు గురయ్యారు. ఈ నేపథ్యంలో 2024 జనవరి 11న పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. మృతుడు ధర్మయ్యకు భార్య రాజమ్మ, ముగ్గురు పిల్లలు ఉన్నారు. పెద్ద కుమార్తెకు వివాహం కాగా, రెండో కుమారుడు రాజబాబు, చిన్న కుమార్తె సింధూజ ప్రస్తుతం కుటుంబ బాధ్యతలను ఎదుర్కొంటున్నారు. కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉండటంతో రైతుస్వరాజ్య వేదిక నాయకులు వారిని పరామర్శించి, రూరల్ డెవలప్మెంట్ సర్వీసు సొసైటీ దృష్టికి తీసుకెళ్లారు.దీనికి స్పందించిన రూరల్ డెవలప్మెంట్



సర్వీసు సొసైటీ రూ.50 వేల వ్యయంతో మేకలను అందజేసి కుటుంబానికి స్థిరమైన ఉపాధి కల్పించింది.ఈ కార్యక్రమానికి రైతుస్వరాజ్య వేదిక రాష్ట్ర నాయకులు బన్నూరి కొండల్ రెడ్డి, ముక్కపుచ్చుకొని అయిలన్న సమన్వయకర్తలుగా వ్యవహరించారు. కార్యక్రమంలో కొండగొర్ల సంతోష్ తోపాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రైతు కుటుంబాలకు అండగా నిలిచిన రూరల్ డెవలప్మెంట్ సర్వీసు సొసైటీ ప్రతినిధులకు రైతుస్వరాజ్య వేదిక జిల్లా కన్వీనర్ కర్నాటకపు సమ్మయ్య కృతజ్ఞతలు తెలిపారు.

# దేవరంపల్లి గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టాపన

**జూలై 1 (జనం సాక్షి):** కాటారం మండల పరిధిలోని రేగుల గూడెం గ్రామపంచాయతీ దేవరాపల్లి గ్రామంలో బొడ్రాయి శంకుస్థాపన ఘనంగా నిర్వహించారు. ఆ పంచాయతీ గ్రామం చాలా పెద్ద గ్రామపంచాయతీ విలువలతో కూడుకున్న సర్పంచ్ లు పదవులు పరిపాలించిన విలువైన వ్యక్తులు ఉన్న గ్రామం, ఈరోజు బొడ్రాయి ప్రతిష్టాపన ఘనంగా నిర్వహించారు . గ్రామంలో కూడుకున్న ఒక గొప్ప పండుగ, పంటలు పండి అమ్ముకొని నూతనంగా వ్యవసాయాన్ని మొదలుపెట్టిన సమయంలో పండుగ వాతావరణం కుటుంబ సభ్యులతో బంధుమిత్రులతో ఆనందంగా జరుపుకుంటున్నారు. రేగులగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ గా నవీన్ రావు కొన్నాళ్లపాటు పరిపాలించి గ్రామాన్ని అభివృద్ధి బాటలో నిలిపిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అతన్ని ప్రాంతం మర్చిపోని వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి , ఇలాంటి సమయంలో కుటుంబంలో గొడవలు ఉన్న ఆడబిడ్డలు అన్నదమ్ములు కలసి పండుగ



జరుపుకోవడం ఆ కుటుంబాన్ని తండ్రికి తల్లికి గొప్ప ఆనందిస్తుంది. పండగ వాతావరణాన్ని అందరూ శాంతిగా ఆనందంగా జరుపుకోవాలని గ్రామ సర్పంచ్ ఆమని సురేష్ , ఉప సర్పంచ్, వార్డు సభ్యులు గ్రామ పెద్దలు ఆనందంగా కోరుకుంటున్నారు.

# దేవరుప్పుల మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా మహేష్ కుమార్

**పాలకుర్తి/ దేవరుప్పుల జూన్ 30 (జనంసాక్షి)** దేవరుప్పుల మండల నూతన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మండలంలోని కోల్కొండ గ్రామానికి చెందిన దావేర అనిల్ కుమార్ ను నియమించినట్లు టీపీసీసీ చీఫ్ బొమ్మగాని మహేష్ కుమార్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. అనిల్ కుమార్ నియామకాన్ని మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు



తెలిపారు.ఈ సందర్భంగా నూతన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దావేర అనిల్ కుమార్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి, టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీ రెడ్డితో పాటు పార్టీ నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.పార్టీని మండల స్థాయిలో మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రతి కార్యకర్తకు సముచిత ప్రాధాన్యత కల్పిస్తూ అందరినీ కలుపుకొని పనిచేస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హులైన లబ్ధిదారునికి చేరేలా కృషి చేస్తానని, కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని, వారి సహకారంతో దేవరుప్పుల మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తానని పేర్కొన్నారు.

# ఓటర్ లిస్ట్ సవరణ ప్రక్రియలో సర్పంచులు కీలక పాత్ర పోషించాలి

## ఆత్మకూర్ తహసీల్దార్ ఎన్. జగన్మోహన్ రెడ్డి

**ఆత్మకూర్, జులై 1 (జనం సాక్షి):** ఆత్మకూరు మండలం ఎంపీడీవో ఆఫీసులో జరిగిన ఓటర్ లిస్ట్ సవరణ ప్రక్రియ సర్పంచ్లకు అవగాహన సదస్సు కలిపించే కార్యక్రమంలో పాల్గొన్న ఆత్మకూర్ తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ సర్ ప్రక్రియలో సర్పంచులు కీలకపాత్ర పోషించాలన్నారు. గ్రామాల్లోని ఓటరు సవరణ కార్యక్రమం జరుగుతున్న క్రమంలో స్థానిక సర్పంచులు పాలక మండల సభ్యులు స్థానిక బూతు లెవల్ ఆఫీసర్స్ తో పాటు బూత్ లెవల్ ఏజెంట్లను కలిసి సవర్ణ ప్రక్రియ లో పాల్గొని గ్రామాల్లో ఉన్న ప్రజలందరికీ ఓటు హక్కు కల్పించి అందులో అర్హులైన ఏ ఒక్క ఓటర్ తొలగిపోకుండా చూసుకోవాలని మరణించిన వారిని



లిస్ట్ ల నుండి తొలగించాలని ఎవరికైతే 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కు కల్పించే బాధ్యత తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఎంపీడీవో ఏం. శ్రీనివాసరెడ్డి, అక్కంపేట సర్పంచ్ ముద్దం సాంబయ్య, పెద్దాపూర్ సర్పంచ్ ఎలకంటి రవి, నీరుకుళ్ళ సర్పంచ్ తడక నీరజ, పెంచికలపేట సర్పంచ్ మంద పెల్లి మరియ రెవెన్యూ సిబ్బంది తదితరులు అందరు పాల్గొన్నారు.

# చాకలి కులస్తులను ఎస్సి జాబితాలో చేర్చాలి

- చాకలి ఎస్సి సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎదునూరి వెంకన్న.
- 9వ,మహాసభ గోడ పోస్టర్ల ఆవిష్కరణ.



**గూడూరు,జులై01(జనంసాక్షి):** చాకలి కులస్తులను ఎస్సి జాబితాలో చేర్చి,తెలంగాణ,ఆంధ్ర రాష్ట్రలలో ఎస్సి హోదా కల్పించకుండా అన్యాయం చేస్తున్నారని చాకలి ఎస్సి సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎదునూరి వెంకన్న అన్నారు.బుధవారం గూడూరు మండల కేంద్రంలో చాకలి కులస్తుల ముఖ్య కార్యకర్తల సమావేశం ఆ సంఘం మండల అధ్యక్షులు రాసమల్ల యాకయ్య అధ్యక్ష తన సమావేశం జరిగినది.ఈసమావేశానికి ముఖ్య అతిధిగా వెంకన్న హాజరై 6న,హైదరాబాద్ లో జరిగే చాకలి కులస్తుల 9వ, మహాసభకు సంబందించిన గోడ పత్రికలను ఆ సంఘం నాయకులతో కలసి ఆవిష్కరించినారు. అనంతరం అయన మాట్లాడారు.భారతదేశంలో 18రాష్ట్రాలలో,3 కేంద్ర పాలిత ప్రాంతాలలో ఉన్న చాకలి కులస్తులను ఎస్సి జాబితాలో చేర్చి, తెలంగాణ,ఆంధ్ర, రాష్ట్రాలలో ఎస్సి హోదా కల్పించకుండా మాకు అన్యాయం చేస్తున్నారని అన్నారు.ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి గతంలో చాకలి వారికీ ఎస్సి హోదా కల్పించాలని మాట్లాడటం జరిగిందని,ఇప్పటికైన అసెంబ్లీలో తీర్మానం చేసి,కేంద్రానికి నివేదికని పంపించాలని కోరారు.అదేవిదంగా ఈనెల 6న,హైదరాబాద్ లో నిర్వహించే చాకలి కులస్తుల 9వ,మహాసభకు తెలంగాణ రాష్ట్ర నలుమూలలనుండి "చాకలి రజక"బంధువులు అధిక సంఖ్యలో తరలి వచ్చి సభను విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాసమల్ల రాములు,చాగంటి భీముడు,రాసమల్ల వెంకన్న, తంగేళ్లపల్లి కృష్ణ,సిరికొండ సాయిలు, కొలిపాక బుచ్చిరాములు, నల్లతీగాల మహిపాల్,మునికుంట్ల యాకయ్య, సురేష్, ఉపేందర్, చిట్టిబాబు వెంకన్న,వీరయ్య, యాకయ్య,తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్‌లో ఎల్‌హెచ్‌పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## నంగారాబేరి ఆధ్వర్యంలో బెల్లయ్య నాయక్ జన్మదిన వేడుకలు



**మహబూబాబాద్ ప్రతినిధి, జూలై 1 (జనం సాక్షి):** లంబాడి హక్కుల పోరాట సమితి నంగారాభేరి (ఎల్‌హెచ్‌పీఎస్) 30వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని బాబు నాయక్ తండాలో బుధవారం ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బోడ లక్ష్మణ్ నాయక్, ఆంగోత్ చందులాల్‌లు ఎల్‌హెచ్‌పీఎస్ జెండాను ఆవిష్కరించి, సంస్థ ఆశయాలు, లక్ష్యాలను ప్రతి కార్యకర్త ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. లంబాడి సమాజ హక్కుల పరిరక్షణ, గిరిజనుల సంక్షేమం, సామాజిక న్యాయం కోసం ఎల్‌హెచ్‌పీఎస్ మూడు దశాబ్దాలుగా నిరంతరంగా పోరాటం చేస్తోందని వారు పేర్కొన్నారు. అనంతరం ఎల్‌హెచ్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు తేజావత్ బెల్లయ్య నాయక్ జన్మదిన వేడుకలను మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, గిరిజనుల హక్కుల సాధనలో ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ భాను పార్వతి భాస్కర్ నాయక్, ఎల్‌హెచ్‌పీఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి భాను పవన్ వీరు నాయక్, కేసముద్రం మండల అధ్యక్షుడు కున్సూత్ దేవేందర్, కళ్యాణ్, సర్వన్, బిక్కు విజయ, బోడ మాలి, మలోత్ రాందాస్‌తో పాటు జిల్లా కమిటీ నాయకులు, కార్యకర్తలు, లంబాడి సంఘ ప్రతినిధులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.

# ప్రైవేట్ పాఠశాలలపై తల్లి ప్రేమ చూపిస్తున్న ఎంఈఓ

- విద్యను వ్యాపారం చేస్తే చూస్తూ ఊరుకోం
- శ్రీ చైతన్య పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి డీఎస్ఏ జిల్లా కన్వీనర్ ఉప్పుల శివ
- పుస్తకాలు, యూనిఫామ్‌లు అమ్ముతున్న గదిని సీజ్ చేసిన ఎంఈఓ



**కమలాపూర్, జులై 01 (జనం సాక్షి ) :-** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని శనిగరం గ్రామంలో ఉన్న శ్రీ చైతన్య హై స్కూల్ లో నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ లు అమ్ముతున్నారన్న సమాచారంతో డెమొక్రటిక్ స్టూడెంట్ అసోసియేషన్ నాయకులు పాఠశాలకు వెళ్లారు. నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్,బ్యాగ్ లు అధిక ధరలకు అమ్మడం ఏంటని స్కూల్ యాజమాన్యాన్ని ప్రశ్నించగా ఏం చేస్తారో చేసుకోండి అంటూ దురుసుగా మాట్లాడారని విద్యార్థి నాయకులు ఆరోపించారు. మండల విద్యాధికారికి సమాచారం ఇవ్వగా వెంటనే అక్కడికి చేరుకొని పాఠ్యపుస్తకాలు నిల్వ ఉంచిన గదిని సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఉప్పుల శివ మాట్లాడుతూ కమలాపూర్ మండలంలోని ప్రైవేట్ పాఠశాలలు లాభార్జనే ధ్యేయంగా పేద విద్యార్థుల నుండి అధిక ఫీజులు,అధిక ధరలకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, బ్యాగ్ లు అమ్ముతున్నారని బయట బుక్ స్టాల్ లో తీసుకుంటాం అన్నా కూడా ఇక్కడే తీసుకోవాలని యాజమాన్యాలు హుకూం జారి చేస్తున్నాయని ఆరోపించారు. మరి కొన్ని పాఠశాలలు అయితే బుక్ స్టాల్ తో మాట్లాడి ఒప్పందం కుదుర్చుకుని ఆ పాఠశాలల పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ లు అమ్ముతున్నారని తెలిపారు. శ్రీ చైతన్య పాఠశాలలో కనీస మౌలిక సదుపాయాలు లేవని, విద్యార్థులను తీసుకువెళ్లే వ్యాన్ లకు ఫిట్నెస్, డ్రైవర్లకు హెవీ లైసెన్స్ లు లేవని పిల్లలకు జరగరానిది ఏదైనా జరిగితే దానికి బాధ్యత ఎవరు వహిస్తారని మండిపడ్డారు. పాఠశాలకు ప్రహరీ గోడ లేదని, ఫైర్ సేఫ్టీ కూడా లేకపోవడం విద్యా శాఖ అధికారుల వైఫల్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తోందన్నారు. మండల విద్యాధికారి ఎందుకు ప్రైవేట్ పాఠశాలల పట్ల తల్లి ప్రేమ చూపిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. ఇప్పటికైనా ఎంఈఓ కళ్ళు తెరిచి ప్రైవేటు పాఠశాలల తనిఖీ చేపట్టాలని లేదంటే ఎంఈఓ గా రాజీనామా చేసి వెళ్లిపోవాలని డిమాండ్ చేశారు. డీఎస్ఎ విద్యార్థి నాయకులు పేద విద్యార్థుల కోసం కొట్లాడుతున్న తీరును హర్షిస్తున్నారు. ఈ కార్యక్రమంలో శశిధర్, వెంకటేష్, అభినయ్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## పాండురంగ సేవాసమితి ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు



**కుబీర్, జులై01, (జనంసాక్షి):** కుబీర్ మండల కేంద్రంలోని విట్ఠలేశ్వర ఆలయ ప్రాంగణంలో పాండురంగ సేవాసమితి ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ శిబిరానికి నిజామాబాద్‌కు చెందిన ప్రముఖ నిపుణులైన వైద్య బృందం హాజరైంది. పరిసర గ్రామాల నుండి వందలాది మంది ప్రజలు తరలివచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వైద్యులు రోగులను క్షుణ్ణంగా పరీక్షించి, బిపి, షుగర్ వంటి వివిధ రకాల పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న బాధితులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజల కోసమే ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాండురంగ సేవాసమితి ప్రతినిధులు, గ్రామ పెద్దలు, రోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బన్సపెల్లి గ్రామ పంచాయతీని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీడీవో

- రికార్డులు, హరితహారం, పారిశుధ్య పనులు పరిశీలన,సర్ ప్రక్రియ పరిశీలన
- పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశం



**దిలావర్‌పూర్, జూలై 01, (జనం సాక్షి):** దిలావర్‌పూర్ మండలంలోని బన్సపల్లి గ్రామ పంచాయతీని మండల పరిషత్ అధికారి (ఎంపీవో) గోవర్ధన్ బుధవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీకి సంబంధించిన వివిధ రికార్డులు, నిధుల వ్యయ నివేదికలను ఎంపీవో క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన హరితహారం నర్సరీ క్షేత్రం, తడి-పొడి చెత్తను వేరుచేసే కేంద్రం (సెగ్రిగేషన్ షెడ్), పల్లె ప్రకృతి వనాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో సాగుతున్న పారిశుధ్య పనులపై సిబ్బందితో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే సర్ ప్రక్రియను క్షేత్ర స్థాయిలో పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, వర్షాకాలం నేపథ్యంలో గ్రామాల్లో పారిశుధ్య లోపాలు లేకుండా చూడాలన్నారు. నిరంతరం బ్లీచింగ్ చల్లడం, దోమల నివారణ మందులు పిచికారీ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యాలయ రికార్డులను పక్కాగా నిర్వహించాలని, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పంచాయతీ సిబ్బందికి సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యలయ సిబ్బంది , తదితరులు ఉన్నారు.

# పెండింగ్ కేసులు వేగంగా పూర్తి చేయాలి

- జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్
- భూపాలపల్లి పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** పెండింగ్ కేసులు వేగంగా పూర్తి చేయాలని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ కోరారు. జిల్లాలో పోలీసు సేవలను మరింత మెరుగుపర్చేందుకు జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ బుధవారం భూపాలపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ రికార్డులు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, సీసీ కెమెరాల పనితీరు, స్టేషన్ పరిసరాల పరిశుభ్రతను ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. కేసుల దర్యాప్తును వేగవంతం చేయడంతో పాటు ప్రజల ఫిర్యాదులను సత్వరంగా పరిష్కరించాలని ఆదేశించారు. శాంతిభద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా వ్యవహరించాలని, నేరాల నియంత్రణకు సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని, ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించేలా పనిచేయాలని సిబ్బందిని ఎస్పీ ఆదేశించారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్త పరీక్షలు



**తాండూర్, జూలై 01(జనం సాక్షి)** మంచిర్యాల జిల్లా : తాండూర్ తెలంగాణ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం రోజున మధుమేహ వ్యాధి పట్ల ప్రజలకు, ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తూ సుమారు 80 మందికి రక్త పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష కార్యదక్షులు ఠాకుర్ ఉమ్రావ్ సింగ్ , సాంబమూర్తి కోశాధికారి గందె రాజన్న ఉపాధ్యక్షులు రాంచందర్, బొమ్మ బాపురెడ్డి మాజీ అధ్యక్షులు రాజయ్య, ఎలక రామచందర్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్టీఈ చట్టం ప్రకారం పాఠశాలల్లో 25% రిజర్వేషన్ అమలు చేయాలి



**నిర్మల్ టౌన్ , జూలై 01,(జనంసాక్షి)** విద్యా హక్కు (ఆర్టీఈ) చట్టం ప్రకారం ప్రతి పాఠశాలలో 25 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బెస్ట్ అవలెబుల్ స్కూల్స్ పథకం కింద జిల్లాలో రూ.5 కోట్ల పెండింగ్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరారు. బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాంలు అందడం లేదని, అర్హులైన విద్యార్థులకు మిగిలిన ప్రైవేట్ పాఠశాలల్లో ప్రవేశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈసమావేశంలో అసంఘ నాయకులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం

- బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు.



**ఏటూరునాగారం, జులై 01(జనంసాక్షి).** ప్రముఖ సామాజిక నాయకులు ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు బుధవారం ఏటూరునాగారం మండల కేంద్రంలో ఇటీవల మరణించిన పలువురు మృతుల కుటుంబ సభ్యులను ప్రత్యక్షంగా కలిసి, వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా తీవ్ర దుఃఖంలో ఉన్న ఆయా కుటుంబాలకు ఆయన తక్షణ ఆర్థిక సహాయాన్ని అందజేసి ధైర్యం చెప్పారు. మరణించిన వావిలాల గౌరమ్మ, కునారపు పుల్లమ్మ, మరియు డేగ నరేంద్ర ల, నివాసాలకు లక్ష్మణ్ బాబు, నేరుగా వెళ్లారు. అక్కడ ఏర్పాటు చేసిన వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ బాబు, మాట్లాడుతూ ఆత్మీయులను కోల్పోయిన బాధిత కుటుంబాలకు అండగా నిలవడం మన బాధ్యత అని పేర్కొన్నారు. అధైర్యపడకుండా ఉండాలని, భవిష్యత్తులోనూ వీరికి ఏ అవసరం వచ్చినా తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని భరోసా ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో లక్ష్మణ్ బాబు వెంట స్థానిక ప్రముఖులు, గ్రామ పెద్దలు, బీఆర్ఎస్ నాయకులు యువకులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంత జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ చూపాలి

- టీయూడబ్ల్యూజే (ఐజేయు) సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్



**కొత్తగూడ జూలై 1జనంసాక్షి :** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ టీయూడబ్ల్యూజే (ఐజేయు)మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సభ్యత్వాల పునరుద్ధరణ,నూతన సభ్యత్వాల నమోదు కార్యక్రమం ఘనంగా జరిగింది. మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన గుంజేడు ముసలమ్మ తల్లి దేవస్థానం ప్రాంగణంలో మండల అధ్యక్షుడు ఎస్.కె. సల్మాన్ పాషా అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యులు దూలం శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపెల్లి శ్రీహరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. జర్నలిస్టుల ఐక్యతే యూనియన్ బలోపేతానికి మూలమని, అర్హులైన ప్రతి జర్నలిస్టు సభ్యత్వం పొందాలని సూచించారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఏజెన్సీ ప్రాంతాల్లో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు మౌలిక సదుపాయాల కొరత, రవాణా ఇబ్బందులు, వృత్తిపరమైన సవాళ్లను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంత ముద్దుబిడ్డ, రాష్ట్ర మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ చూపి, ఇక్కడి జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలి. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఈ సమావేశం అనంతరం జర్నలిస్టులంతా ఉత్సాహంగా సభ్యత్వాలను పునరుద్ధరించుకోవడంతో పాటు కొత్త సభ్యత్వాలు నమోదు చేసుకున్నారు. యూనియన్ బలోపేతం, జర్నలిస్టుల సంక్షేమం కోసం జిల్లా కమిటీ చేపట్టే ప్రతి కార్యక్రమానికి పూర్తి సహకారం అందిస్తామని సభ్యులందరూ ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఉప అధ్యక్షులు ఉమ్మగాని మధు, రమణ, సత్యనారాయణ, కోరే పాపన్న, సహాయ కార్యదర్శి రావూరి ప్రశాంత్,జిల్లా నాయకులు పాలడుగు శ్రీధర్, జంగాల వినయ్ కుమార్, మహమ్మద్ అజ్మీర్, శెట్టి పరశురాములు అలాగే మండల ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, వెంకటేశ్వర్లు, ముఖ్య సలహాదారులు సునీల్, ప్రచార కార్యదర్శులు ఉబ్బని శ్రీహరి, తీగల ప్రేమ్ సాగర్, రాకేష్ వర్మ, చాపల శ్రీనివాస్, నాంపల్లి రాజ్ కుమార్, వాసం వెంకటేష్, తాటి సుదర్శన్, బిక్షపతితో పాటు మండల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ రద్దు గ్రామీణ పేదలపై తీవ్ర భారం

### రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపల్లి బాబు



**దుగ్గొండి, జూలై 1( జనంసాక్షి):** ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి వికసత్ భారత్ జీ రాంజీ పథకాన్ని ప్రవేశపెట్టడం గ్రామీణ పేదల జీవనోపాధిపై మోడీ ప్రభుత్వం భారం మోపడమేనని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపల్లి బాబు అన్నారు. బుధవారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని కోరుతూ వివిధ గ్రామ పంచాయతీల కార్యదర్శులకు తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియుల ఆధ్వర్యంలో మెమోరండాలుఅందించారు ఈ సందర్భంగా రేకంపల్లి లో జరిగిన కార్యక్రమంలో బాబు పాల్గొని మాట్లాడినారు. గ్రామీణ ప్రాంతాలలో ఒక్కొక్క గ్రామంలో వందలాది కుటుంబాలు ఉపాధి హామీ పథకం ద్వారా ఆర్థిక ప్రయోజనాలు పొందారు. కానీ మోడీ ప్రభుత్వం గ్రామీణ పేదల యొక్క పొట్ట కొట్టడం కోసానికి ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసిందని విమర్శించారు. ఉపాధి హామీ పథకంలో ఉన్న సౌకర్యాలు తీసేస్తూ చట్టం స్థానంలో పథకాన్ని తీసుకురావడమే మోడీ ప్రభుత్వము కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చేస్తున్న కుట్ర అని విమర్శించారు. మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కుట్రపూరిత గ్రామీణ పేదల వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా గ్రామీణ ప్రజానీకమంతా రాజకీయాలకతీతంగా సంఘటితపడి భవిష్యత్తులో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిలబెట్టుకోవడం కోసం పోరాటం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు పొన్నం మొగిలి , శివాజీ నగర్ గ్రామపంచాయతీలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు పుచ్చకాయల కృష్ణారెడ్డి, నాచినపెల్లి పొన కల్ బికాజిపపల్లి గ్రామ లో జరిగిన కార్యక్రమంలో రైతు సంఘం మండల సహాయ కార్యదర్శి పుచ్చకాల మహేందర్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పుచ్చకాయల భాస్కర్ రెడ్డి, తిమ్మంపేటలో జరిగిన కార్యక్రమంలో రై సంఘం మండల కార్యదర్శి అక్క పెల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

## రాజోలు ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ

### జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ మూర్తి



**కురవి,జూలై 01(జనం సాక్షి):** రాజోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణమూర్తి బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణను పరిశీలించిన ఆయన, పాఠశాల వాతావరణం ఎంతో ఆహ్లాదకరంగా ఉందని ప్రశంసించారు. అనంతరం అన్ని తరగతి గదులను ప్రత్యక్షంగా సందర్శించి బోధన--అభ్యసన ప్రక్రియను పరిశీలించారు. ఉపాధ్యాయుల బోధన విధానం సంతృప్తికరంగా ఉందని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. విద్యార్థుల హాజరు శాతాన్ని మరింత పెంపొందించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. తరగతి గదులు, కార్యాలయ గది నిర్వహణ, పాఠశాల రికార్డుల నిర్వహణ, పరిశుభ్రత తదితర అంశాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం అన్ని రికార్డులను పరిశీలించి, మధ్యాహ్న భోజన పథకం అమలుపై కొన్ని సూచనలు, సలహాలు అందించారు. ప్రతి విద్యార్థి విద్యా, సర్వతోముఖ అభివృద్ధి కోసం ప్రతి ఉపాధ్యాయుడు అంకితభావంతో కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి సూచించారు. ఈ సందర్భంగా ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు మోహన్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వైద్యుల త్యాగం సమాజానికి స్ఫూర్తి

## మైత్రి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో డాక్టర్స్ డే వేడుకలు



**మహబూబాబాద్ ప్రతినిధి, జూలై 1 (జనం సాక్షి):** జాతీయ వైద్యుల దినోత్సవం ('డాక్టర్స్ డే) సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మైత్రి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. హాస్పిటల్ చైర్మన్ సుచిత్ర బాలు నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి డీసీహెచ్ఎస్ డాక్టర్ చింత రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా వైద్యులందరితో కేక్ కట్ చేయించి, అనంతరం హాస్పిటల్ చీఫ్, సీనియర్ ఎండీ ఫిజిషియన్ డాక్టర్ బాలు నాయక్, డాక్టర్ నరేంద్ర, డాక్టర్ నాగార్జున రెడ్డి, డాక్టర్ సైదా అలీ, డాక్టర్ కుమార్, డాక్టర్ రియాజ్, డాక్టర్ హేమంత్ తదితర వైద్యులను పుష్పగుచ్ఛాలు, శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా హాస్పిటల్ చైర్మన్ సుచిత్ర బాలు నాయక్ మాట్లాడుతూ, "వైద్యో నారాయణో హరి" అనే సూక్తికి నిదర్శనంగా వైద్యులు తమ సేవాభావంతో ప్రజల ప్రాణాలను కాపాడుతూ సమాజానికి ఆరోగ్య భద్రతను అందిస్తున్నారని కొనియాడారు. తమ కుటుంబాలకు దూరంగా ఉండి, రాత్రింబవళ్లు సేవలందిస్తూ మానవాళి కోసం అంకితభావంతో పనిచేస్తున్న ప్రతి వైద్యుడు సమాజానికి ఆదర్శమని అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా వైద్యులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి సేవలు మరింత మందికి ఆరోగ్యం, ఆశను అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, హాస్పిటల్ ఉద్యోగులు, వైద్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భూలక్ష్మి విగ్రహ ప్రతిష్టనలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు పుల్లూరి రామయ్యపల్లిలో బుధవారం నిర్వహించిన భూలక్ష్మి, మహాలక్ష్మి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి పాల్గొన్నారు. గ్రామ ప్రజలు ఆనందోత్సాహాల మధ్య నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులతో కలిసి అమ్మవార్లను దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామంలో సుఖశాంతులను, ఐక్యతను పెంపొందిస్తాయని మాజీ ఎమ్మెల్యే అన్నారు. గ్రామ ప్రజలకు ఆయురారోగ్యాలు కలగాలని గ్రామ దేవతలను ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### ఎలక్ట్రికల్ షాప్ ప్రారంభం..

జయశంకర్ సెంటర్‌లో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి చేతుల మీదుగా ఎలక్ట్రికల్ షాప్ ప్రారంభించారు. షాప్ యజమానులకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే, వారి వ్యాపారం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. స్థానికంగా వ్యాపారాలు పెరగడం వల్ల యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో షాప్ యజమానులు, కుటుంబ సభ్యులు, స్థానిక వ్యాపారులు పాల్గొన్నారు.

# మరిపెడ ఉన్నత పాఠశాలలో సమగ్ర శిక్ష సామాజిక తనిఖీ



**మరిపెడ జూలై 1(జనంసాక్షి)** సెంటర్ ఫర్ ఎకనామిక్స్ అండ్ సోషల్ స్టడీస్ (సిఈఎస్ఎస్) ఆధ్వర్యంలో శ్రీమతి గాదెగాని అరుణ పర్యవేక్షణలో బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మరిపెడలో సమగ్ర శిక్ష సామాజిక తనిఖీ ( సోషల్ ఆడిట్ ) విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా పాఠశాలకు సంబంధించిన పరిపాలనా రికార్డులు, విడుదలైన వివిధ గ్రాంట్ల వినియోగం, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన పత్రాలను పరిశీలించారు. అలాగే విద్యార్థుల నమోదు, విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ, మధ్యాహ్న భోజన పథకం అమలు, మరుగుదొడ్ల నిర్వహణ, ఆట స్థలం వినియోగం, గ్రంథాలయ సేవలు, విజ్ఞాన శాస్త్ర ప్రయోగశాల నిర్వహణ, పాఠశాల నిర్వహణ కమిటీల పనితీరు, బోధనోపకరణాల వినియోగం, డిజిటల్ బోధన, విద్యా ప్రమాణాలు తదితర అంశాలపై సమగ్రంగా సామాజిక తనిఖీ చేపట్టారు. తనిఖీ ప్రక్రియలో వివిధ సామాజిక వర్గాల ప్రతినిధులు, పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులతో ప్రత్యక్షంగా సమావేశమై పాఠశాల నిర్వహణ, బోధన, సౌకర్యాలు మరియు ప్రభుత్వ పథకాల అమలుపై వారి అభిప్రాయాలను తెలుసుకొని పలు అంశాలపై పరిశీలన నిర్వహించారు. తనిఖీ అనంతరం పాఠశాల నిర్వహణ, విద్యా ప్రమాణాలు, ప్రభుత్వ నిధుల వినియోగంలో పారదర్శకత, విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, ఉపాధ్యాయుల సేవల పట్ల సామాజిక తనిఖీ బృందం పూర్తి సంతృప్తిని వ్యక్తం చేసింది. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పాఠశాల సమర్థవంతంగా నిర్వహించబడుతున్నట్లు ప్రశంసించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తపాల శాఖ ఉద్యోగుల సేవలు వెలకట్టలేనివి

## లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఠాకూర్ ఉమ్రావ్ సింగ్




**తాండూర్, జూలై 01(జనం సాక్షి)** తపాల శాఖ ఉద్యోగుల సేవలు వెలకట్టలేనివని తాండూర్ లయన్స్ క్లబ్ ప్రతినిధులు కొనియాడారు.జాతీయ తపాల దినోత్సవం (పోస్టల్ డే) పురస్కరించుకుని తాండూర్ తపాల కార్యాలయ సిబ్బందిని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు ఠాకూర్ ఉమ్రావ్ సింగ్ పోస్టల్ దినోత్సవం సందర్భంగా రాత్రింబవళు శ్రమిస్తూ, ప్రజలకు విశిష్ట సేవలందిస్తున్న మన పోస్టల్ ఉద్యోగులందరికీ నా హృదయపూర్వక అభినందనలు మరియు సన్మాన వందనాలు. ఈనాటి మన సాంకేతిక యుగంలో ఎన్నో మార్పులు వచ్చినప్పటికీ, ఉత్తరం ముక్కతో మొదలైన పోస్టల్ శాఖ ప్రయాణం నేడు బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, ఈ-కామర్స్ సేవల వరకు విస్తరించి ప్రతి ఇంటా నమ్మకమైన భాగస్వామిగా నిలిచింది. ఈ విజయానికి ముఖ్య కారణం మన పోస్టల్ ఉద్యోగుల అంకితభావం అన్నారు,ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు ఠాకూర్ ఉమ్రావ్ సింగ్, ఉపాధ్యక్షులు సాంబమూర్తి, రాంచందర్, చందు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

## ఖానాపూర్ ఎంపిడిఓ రాధా రాథోడ్



**ఖానాపూర్ రూరల్ 1 జూలై (జనం సాక్షి):** విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి అని ఖానాపూర్ ఎంపిడిఓ రాధా రాథోడ్ అన్నారు.బుధవారం రాజుర, బావాపూర్, సింగపూర్ గ్రామాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా రాజుర గ్రామంలోని మధ్యాహ్న భోజనం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైనటువంటి భోజనాన్ని అందించాలని సూచించారు అలాగే సింగపూర్ గ్రామంలోని నర్సరీలను ఆమె పరిశీలించి కలుపు మొక్కలను తీసివేసి ఆరోగ్యకరమైన మొక్కలను గ్రామస్తులకు అందించాలని ఆమె అన్నారు, బావా పూర్ ఆర్ గ్రామంలో నిర్మిస్తున్న వంటి పాఠశాల ప్రహరీ గోడను ఆమె పరిశీలించి,నాణ్యత లోపం ఉండకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌లో కలెక్టర్ భోజనం



**నిర్మల్ బ్యూరో, జూలై 1:( జనంసాక్షి)** జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా బుధవారం కలెక్టరేట్ ప్రాంగణంలోని ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌లో మధ్యాహ్న భోజనం చేసి, ఆహారం నాణ్యత, పరిశుభ్రతను పరిశీలించారు. క్యాంటీన్‌లో అందిస్తున్న ఆహారం రుచికరంగా, నాణ్యతతో ఉందని నిర్వాహకులను అభినందించారు. ప్రజలు, అధికారులు, ఉద్యోగులకు ప్రతిరోజూ పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైన, పోషకాహారం అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అనంతరం భోజనానికి సంబంధించిన చెల్లింపును యూపీఐ ద్వారా స్వయంగా చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డీఆర్‌డీఓ విజయలక్ష్మి తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలలు విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉండాలి

## ఎంపీడీవో సిహెచ్ వరుణ్ కుమార్

**-గోవిందరావుపేట జులై( జనం సాక్షి ). 01.07.26** ఆశ్రమ పాఠశాల లో చదివే విద్యార్థులకు వసతి సౌకర్యం ఉండాలని స్థానిక ఎంపీడీవో సిహెచ్ వరుణ్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని ప్రాజెక్టునగర్ బాలికల ఆశ్రమ పాఠశాల మరియు కర్లపల్లి బాలుర ఆశ్రమ పాఠశాలలను ఎంపీడీవో వరుణ్ కుమార్ స్థానిక పంచాయతీ కార్యదర్శితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ వసతి గృహాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు చేపట్టాలని, ప్రధానంగా పరిశుభ్రతపై విద్యార్థులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రభుత్వ నిర్దేశించిన ప్రకారంగా మెనూ పాటించాలని సూచించారు. నిరంతర పర్యవేక్షణ ఉంటుందని అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు.



## పురుడు పోసిన వారే.. నామకరణం చేసారు




**మావల(జనం సాక్షి)** అంతర్జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆస్పత్రిలో అరుదైన ఘటన చోటుచేసుకుంది. ఆదిలాబాద్‌రూరల్ మండలంలోని జందాపూర్ గ్రామానికి చెందిన ప్రవీణ్-- హేమలత దంపతులకు రెండో సంతానంగా గతనెల 22న మగ బిడ్డ పుట్టాడు. సిజేరియన్ కాన్పు కావడంతో ఆస్పత్రిలోని వైద్యులు, సిబ్బంది అందించిన సేవలపై వారు హర్షం వ్యక్తం చేశారు.దంపతులు తమ బాబుకు నామకరణం చేయాలని కోరారు. రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ బాబుకు శ్రీరాముగా నామకరణం చేసి ఆశీర్వదించారు. అంతరం ఆ దంపతులకు నూతన వస్త్రాలు పెట్టీ బాబు ఒక గొప్ప వైద్యునిగా కావాలని ఆకాంక్షించారు.డా.జై సింగ్ రాథోడ్ మాట్లాడుతూ డాక్టర్స్ డే రోజు ఈ బాబుకు నామకరణం చేయడం రిమ్స్ కు దక్కిన గౌరవంగా భావిస్తున్నామని పేర్కొన్నారు.పలువురు వైద్యులు, శ్రీరామ్ కుటుంబ సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం



**బోథ్,జూలై 01(జనంసాక్షి)** బోథ్ మండలంలోని అందూర్ గ్రామ సమీపంలో గుర్తు తెలియని మృతదేహం బుధవారం లభ్యమైంది.మృతదేహన్ని గుర్తించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతుడి వయసు సుమారు 45 సంవత్సరాలు ఉంటుంది అని అంచనా వేశారు.వ్యక్తిని హత్య చేసి పడేసినట్లు గుర్తించారు. మృతుడికి సంబంధించిన వివరాలు తెలిసినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ పురుషోత్తం పేర్కొన్నారు.

## రేషన్ బియ్యం పంపిణీ ప్రక్రియ వేగవంతం చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు**



**మంచిర్యాల ప్రతినిధి ,జూలై 1, జనంసాక్షి** మంచిర్యాల ఎం ఎల్ ఎస్ పాయింట్ గోదాము నుండి రేషన్ బియ్యం లోడింగ్, పంపిణీ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ మండలం తీగల్ పహాడ్ లో గల ఎం.ఎల్.ఎస్. పాయింట్ గోదామును పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ, అధికారులతో కలిసి తనిఖీ చేసి ధాన్యం ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... గోదాము నుండి రేషన్ బియ్యం లోడింగ్, పంపిణీ పరిక్రియను వేగవంతం చేయాలని, వీలైనంత త్వరగా డీలర్లకు చేరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బియ్యం తరలింపులో జాప్యం కారణంగా ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా పర్యవేక్షించాలని స్టేజ్ 2 గుత్తేదారు, సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే మా లక్ష్యం

- విద్యార్థుల సౌకర్యార్థం పట్ల టాటా మ్యాజిక్ వాహనం ఏర్పాటు
- మండల విద్యాధికారి సాంబశివరావు



**మహాముత్తారం జులై 01 (జనం సాక్షి)** ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ఒక ప్రయత్నంలో భాగంగా మా లక్ష్యం దిశగా కృషి చేస్తామని మండల విద్యాధికారి సాంబశివరావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచి ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసే లక్ష్యంతో ప్రధానోపాధ్యాయులు చేరి ప్రభాకర్ ఆధ్వర్యంలో టాటా మ్యాజిక్ వాహనాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి సాంబశివరావు టాటా మ్యాజిక్ వాహనాన్ని ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఆయన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మెరుగైన వసతులు, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం విద్యను బోధిస్తున్నామని అన్నారు. ప్రధానోపాధ్యాయులు చేరి ప్రభాకర్ మాట్లాడుతూ, విద్యార్థుల రవాణా సౌకర్యం కోసం ఈ టాటా మ్యాజిక్‌ను ఏర్పాటు చేశామని, దీనివల్ల పరిసర ప్రాంతాల విద్యార్థులు పాఠశాలకు సకాలంలో వచ్చేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల ప్రభుత్వ పాఠశాల పట్ల కృషి చేయాలని తల్లిదండ్రులకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే మాకు తెలియ చేస్తే దానికి గాను ప్రత్యయం ఆలోచింప చేస్తామని తెలిపారు. ఇంత మంచి అవకాశాన్ని తల్లిదండ్రులు పిల్లలకు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సురేందర్, సతీష్,ప్రకాష్, ఉపాధ్యాయులు అజ్మీర అనిల్, విజయ్ కుమార్, రామ్ సింగ్, రవీందర్, రవి నాయక్, రఘుపతి, నెహ్రూ, కవిత, అనిల్, శారద, శ్యామల, మంజుల, ఎమ్మార్సీ కార్యాలయ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు పట్టాలు,ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే వరకు పోరాటం ఆగదు..

- సిపిఐ,ఎంసిపిఐ(యు), సిపిఎం జిల్లా నేతలు భాషుమియా, పెద్దారపు రమేష్ సింగారపు బాబు.
- వామపక్షాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి..
- కలెక్టరేట్ మెట్రోలో పాల్గొన్న నాయకులు..
- సమావేశంలో మాట్లాడుతున్న పెద్దార రమేష్..



**వరంగల్ ప్రతినిధి, జూలై 1 (జనంసాక్షి):** అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలు పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే వరకు పోరాటం ఆగదని సిపిఐ ఎం సి పి ఐ (యు) జిల్లా కార్యదర్శులు ఎండి బాష్మియా పెద్దారపు రమేష్ సిపిఎం జిల్లా నాయకుడు సింగారపు బాబు హెచ్చరించారు. బుధవారం వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ప్రభుత్వ భూములను రక్షించి గుడిసె వాసులకు పట్టాలు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఏకశిలా పార్కు నుంచి వరంగల్ కలెక్టరేట్ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించి పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్న క్రయవిక్రయాలు జరుపుతున్న పట్టించుకోని ప్రభుత్వ యంత్రాంగం పేదలు నిలువ నీడ కోసం 40, 50, 60 గజాలలో గుడిసెలు వేసుకుంటే మాత్రం కేసులు పెట్టి నిర్బంధాలను ప్రయోగించి గుడిసెలను తొలగించి నిరాశ్రయులు చేస్తున్నారని ఎంతవరకు సమంజసమని అన్నారు. గత ప్రభుత్వం స్వరాష్ట్రం ఏర్పడితే పేదలందరికీ కూడు గూడు నీడ ఏర్పడుతుందని ఆశలు కల్పించి అమలు చేయడం లేదని ఆ ప్రభుత్వాన్ని ఓడించి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దెనెక్కిస్తే గత ప్రభుత్వం వలె ఈ ప్రభుత్వం కూడా పేదలపై జులుం ప్రదర్శిస్తుందని ఇది అన్యాయం అన్నారు. ఇప్పటికైనా పేదలు వేసుకున్న గుడిసెలకు రక్షణ కల్పించి పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు లేకపోతే గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. అనంతరం జిల్లా డిఆర్ఓ విజయలక్ష్మి ద్వారా కలెక్టర్కు మెమోరాండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సిపిఎం ఎంసిపిఐ(యు), న్యూడెమోక్రసీ, లిబరేషన్ రాష్ట్ర జిల్లా నాయకులు చింతమల్ల రంగయ్య, మాలోత్ సాగర్, గంగుల దయాకర్, అక్కనపెల్లి యాదగిరి, రాచర్ల బాలరాజు,నర్ర ప్రతాప్, కన్నం వెంకన్న, ముక్కెర రామస్వామి, దండు లక్ష్మణ్, కనకం సంధ్య, సాంబమూర్తి నలిగంటి రత్నమాల, ఆరూరి కుమార్, గణిపాక ఓదేలు నరసయ్య తదితరులతోపాటు వందలాది మంది పేదలు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్స్ డే



**రెబ్బెన, జూలై 01(జనంసాక్షి):** లైన్స్ క్లబ్ ఆఫ్ గోలేటి స్పోర్ట్స్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే ను ఘనంగా జరిపారు ముందుగా డాక్టర్ సంగీత డాక్టర్ సుప్రియ లను సార్ వాళ్ళతో ఘనంగా సన్మానించారు అనంతరం రోగులకు పండ్ల పంపిణీ చేశారు అదేవిధంగా పోస్టర్ డే సందర్భంగ పోస్ట్ మాస్టర్ శ్రీనివాసులు ఘనంగా సన్మానించడం జరిగింది. అదేవిధంగా చార్టెడ్ అకౌంట్ డే సందర్భంగా ఫైనాన్స్ మేనేజర్ రవికుమార్ను అకౌంటెంట్ ఆఫీసర్ మధు కిరణ్ ను శాలువాలతో సన్మానించడం జరిగింది రెబ్బెన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు పెన్నుల పంపిణీ చేయడం జరిగింది అంగన్వాడి పాఠశాల ముందు మొక్కలు నాటడం జరిగింది అదేవిధంగా విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేశారు. గోరటి ఎక్స్ రోడ్లో టిఫిన్లను పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ గోలేటి స్పోర్ట్స్ అధ్యక్షులు దీకొండ సంజీవ్ కుమార్ సెక్రెటరీ ఉప్పులేటి శంకర్ లైన్స్ క్లబ్ ఆఫ్ గోలేటి స్పోర్ట్స్ డైరెక్టర్ మహేందర్ జెడ్ సి ఉజ్వల్ కుమార్ లతోపాటు ఉపాధ్యాయులు ఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# స్టేషన్ ఘన్పూర్ మున్సిపాలిటీని అన్ని విధాలా అభివృద్ధి చేస్తా

మున్సిపాలిటీలో కమిషనర్ నుండి కింది స్థాయి సిబ్బంది వరకు ప్రతీ ఒక్కరూ అందుబాటులో ఉండాలని సూచించారు. పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, మున్సిపాలిటీ పరిధిలోని ఎక్కడా వర్షపు నీరు, మురుగు నీరు నిల్వ ఉండ కుండా చూసుకోవలాని తెలిపారు. కాలనీలలోని ఖాళీ స్థలాలలో గడ్డి, చెట్ల పొదలు, శిథిలావస్థలో ఉన్న ఇళ్లను తొలగించాలని చెప్పారు. ఇళ్లలో నుండి రోడ్లపైకి నీరు రాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. వీధిలైట్లు,పోల్స్ ఏర్పాటు వంటి పనులతో విద్యుత్ సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ స్థలా లలో,రోడ్డుపై ఉన్న షాపులను వేంటేనే తొలగించా లని చెప్పారు. కౌన్సిలర్లు వార్డులలో తిరిగి సమ స్యలు తెలుసుకోవాలని సూచించారు. మున్సిపా లిటీలో మొదటి విడతలో టెండర్లు పూర్తి అయిన పనులను వేగంగా పూర్తి చేయాలనీ అలాగే రెండో విడత టెండర్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ప్రతీ వార్డుకు 10లక్షలు, 10ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ నిధులతో మీ వార్డులలో అత్యవసర మైన ప్రజలకు ఉపయోగపడే పనులు చేపట్టడాని కి ప్రతిపాదనలు ఇవ్వాలని సూచించారు. అలాగే మీ వార్డులలలో గుడిసెలు,కవర్లు,రేకుల ఇళ్లలలో ఉంటున్న నిజమైన అర్హులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతాయాని అందుకనుగుణంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారు ప్రతిపాదనలు ఇవ్వాల ని అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఆన్ లైన్ కానీ ఇళ్లను ఆన్ లైన్ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రతీ నెల 1వ తేదీనే పారిశు ధ్య కార్మికులకు జీతాలు చెల్లించాల ని, అలాగే 100పన్నులు వసూలు చేయాలని వెల్లడించారు. మున్సిపాలిటీపరిధిలో100 పడకల ఆసుపత్రి, ఇంటిగ్రేటెడ్ రెవెన్యూ డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్, డిగ్రీ కళాశాలతో పాటు50కోట్లఅభివృద్ధి పనులు పూర్తి చేసి రానున్న రెండేళ్లలో స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ రూపు రేఖలు మార్చేస్తా నని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, కమిషనర్ రాధాకృష్ణ, వైస్ చైర్మన్ నీల రాజమ్మ, మేనేజర్ సత్యనారాయణ,కౌన్సిలర్లు తాటికొండ మధు, గుర్రం హరినాథ్, హైమా, బుర్ర రాజేశ్వర్, రమ్య, అనిల్, సుమలత,రాజేష్,సంపత్ రాజ్ , అనూష, సంగీత, కృష్ణవేణి, బొల్లు లక్ష్మి, రజిత, స్వరూప, పొన్న రవి,కో ఆప్షన్ సభ్యులు బూర్ల లతా శంకర్, షేక్ రహమతున్నీసా బేగం, మాషుక్, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మికులు లేని ములుగు జిల్లాను నిర్మిద్దాం

స్కూల్స్ లలో చేర్పించాలని సూచించారు. అనంతరం జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె.ఓంకార్ మాట్లాడుతూ జిల్లాలో ఆపరేషన్ స్మైల్ - 11 ఆపరేషన్ స్మైల్ - 12లలో భాగంగా పోలీస్, కార్మికశాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగము ఉ చైల్డ్ హెల్ప్ లైన్ విభాగాల సిబ్బంది క్షేత్ర స్థాయి లో నిర్వహించిన రెస్క్యూల వివరాలను వివరించారు. జిల్లాలో బాలల కార్మికులు ఎక్కువగా ఉండే అవకాశమున్న హాట్ స్పాట్ లను వివరించారు. ముఖ్యంగా ఆపరేషన్ ముస్కాన్ -12 లో భాగంగా మండలాల వారీగా కేటాయించిన ఆపరేషన్ ముస్కాన్ టీంలు క్షేత్ర స్థాయిలో వివిధ రకాల చిన్నారులను రెస్క్యూ చేయడంలో బాలల న్యాయ చట్టం ను అనుసరించి తదుపరి ప్రక్రియను ఎలా చేపట్టాలనే విషయాలను వివరించారు. చివరగా డిఎల్ఎస్ఎ ప్రతినిధి మహేందర్ మాట్లాడుతూ బాలల హక్కుల ఉల్లంఘన జరుగకుండా బాలల హక్కుల పరిరక్షణకు పాటుపడి అంతాకలిసి ఈ ఆపరేషన్ ముస్కాన్ 12 కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమం లో ములుగు, ఏటూరునాగారం పోలీసు సబ్ డివిజన్ ల పరిధిలోని పోలీసు సిబ్బంది ఎస్ఐ ఇమ్మాన్యుయేల్ కాంతారావు, టీమ్ కానిస్టేబుల్స్, జిల్లా బాల పరిరక్షణ విభాగము పీఓ లు కృష్ణవేణి, హరికృష్ణ,సంజీవ,చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ నరేష్, ఆయా విభాగాల క్షేత్ర స్థాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ములుగులో ఉచిత కుట్టుమిషన్ శిక్షణ

మాట నిలబెట్టుకుంటామని ఆమె హామీ ఇచ్చారు. కుటుంబ పోషణ భారం మహిళలపై పడకుండా, వారికి ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశం కల్పించే దూరదృష్టితో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నాయకులు వెల్లడించారు.

# ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ నిర్వహణలో రాజకీయ పార్టీలు సహకరించాలి

- జిల్లా కలెక్టర్ కె.హరిత



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జులై 01(జనంసాక్షి ):** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ జిల్లాలో విజయవంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్, జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణు, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా బూత్ స్థాయి అధికారులు పంపిణీ చేసిన ఎన్యుమరేషన్ ఫారాలను సరైన సమాచారంతో నింపి తిరిగి ఫారాలను బూత్ స్థాయి అధికారులకు అందించే విధంగా ఆయా రాజకీయ పార్టీలు నియమించిన బూత్ స్థాయి ఏజెంట్లు క్షేత్రస్థాయిలో వెళ్లేలా రాజకీయ పార్టీలు దృష్టి సారించాలని తెలిపారు. ఇప్పటివరకు ఎన్యుమరెషన్ ఫారాల పంపిణీ 94 శాతం పూర్తి అయ్యిందని, 11 వేల 310 మంది ఓటర్ల వివరాలను డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఇంకా 23 రోజుల గడువు మిగిలి ఉందని, ఓటరు వివరాలు నింపిన ఎన్యుమరేషన్ ఫారాలపై కలర్ ఫోటో అతికించి చరవాణి నెంబర్ తప్పనిసరిగా రాయాలని, నింపిన ఫారాన్ని బూత్ స్థాయి అధికారులకు అందించకపోతే ఓటును కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు. ఎన్యుమరేషన్ పారాన్ని నింపే పద్ధతిని వివరించడం జరిగిందని, లఘు చిత్రాలు కూడా అందించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ విజయవంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

**స్వయం సహాయక సంఘాల రుణాల రికవరీలో పురోగతి సాధించాలి**

జిల్లాలో స్వయం సహాయక సంఘాలకు అందించిన రుణాలను తిరిగి వసూలు చేయడంలో పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశం జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు తో కలిసి సెర్ప్ ఏ పి ఎం లు, డిపిఎం లతో బ్యాంకు లింకేజీ, స్త్రీ నిధి రుణాల రికవరీ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని స్వయం సహాయక సంఘాల సభ్యులకు స్త్రీ నిధి పథకం కింద 18 కోట్ల రూపాయలు రుణం అందించడం జరిగిందని, ఈ రుణాలను నిబంధనల ప్రకారం తిరిగి వసూలు చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా చింతలమానేపల్లి మండలం కర్జవల్లి గ్రామానికి చెందిన గ్రామ సమాఖ్య భవన నిర్మాణానికి స్థలాన్ని దానంగా ఇచ్చిన బింకరి పోచక్క నారాయణను శాలువాతో సత్కరించి మిఠాయి తినిపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి సాంబశివరావు, మెప్మా పి డి మోతిరామ్, డి పి ఎం లు, ఎ పి ఎం లు పాల్గొన్నారు.

# ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తులు

- కోఆర్డినేటర్ యు.గంగాధర్



**నిర్మల్ రూరల్, జూలై1(జనం సాక్షి) :** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ డిగ్రీలో ప్రవేశాలకు దరఖా స్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.ఎం. సుధాకర్,కోఆర్డినేటర్ డాక్టర్ యు.గంగాధర్ ఒక ప్రకటనలో తెలిపారు. బిఎ,బీకాం,బీఎస్సీ కోర్సులు నచ్చిన సబ్జెక్టులు ఎంపిక చేసుకొని దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఆగస్టు7 వ తేదీ వరకు అవకాశం ఉందని తెలిపారు. ప్రతి సంవత్సరం నిర్మల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ ద్వారా వందలాదిమంది విద్యార్థులకు డిగ్రీ దూరవిద్య అందిస్తున్నట్లు తెలిపారు. వివరాలకు యూనివర్సిటీ వెబ్సైట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మల్లోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్లో సంప్రదించాలని తెలిపారు.

# బిజెపి నాయకులపై పెట్టిన అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలి

**బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్**



**మంచిర్యాల ప్రతి నిధి (జనంసాక్షి) :** మంచిర్యాల మున్సి పల్ కార్పొరేషన్ సమావే శంలో కార్పొరేషన్ లో జరుగుతున్న అవినీతి పై, సమస్యల పై ప్రశ్నించిన బీజేపీ కార్పొరేటర్ల ను సస్పెండ్ చేయడంతో శాంతియుత నిరసన చేసిన బీజేపీ కార్పొరేటర్ల , బీజేపీ నాయకుల పై పెట్టిన అక్రమ కేసును వెంటనే ఉపసంహరించుకోవాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ డిమాండ్ చేశారు. బుధవారం డీసీపీ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరసన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి , జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ బీజేపీ నాయకులు పాల్గొని డీసీపీ కి వినతి పత్రం అందజేశారు .ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ లో జరుగుతున్న అవినీతి, నిధులు దుర్వినియోగం పై వెంటనే విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. మంచిర్యాల కార్పొరేషన్లో పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులతో అభివృద్ధి చెందుతుంది తప్ప రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వడం లేదని అన్నారు. మంచిర్యాల లో నిర్మించిన మహా ప్రస్థానానికి 4 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం నిధులు ఉన్న మీెూ మాత్రం పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్టుగా చెప్పుకుంటున్నారని అన్నారు. అదే విధంగా మంచిర్యాల జిల్లాలో ఏడు మున్సిపాలిటీలకు కేంద్ర ప్రభుత్వం అమృత్ పథకం కింద మంచి నీటి సరఫరా కోసం మరియు చెరువుల అభివృద్ధికి 320 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసిందని తెలిపారు. మంచిర్యాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ నిధులు తప్ప రాష్ట్ర ప్రభుత్వ నిధులు ఏమీ లేవని అన్నారు. కార్పొరేషన్ లో జరుగుతున్న అవినీతి పై తక్షణమే విచారణ చేపట్టాలని అదే విధంగా బీజేపీ కార్పొరేటర్లు, నాయకుల పై పెట్టిన అక్రమ కేసును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యకరమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గాజుల ముఖేష్ గౌడ్, కార్పొరేటర్లు కస్తూరి నాగరాజు, బోట్ల అనిత, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, ఎనగందుల కృష్ణ మూర్తి, పట్టి వెంకట కృష్ణ, అక్కల రమేష్, వైద్య శ్రీధర్, రాచర్ల సంతోష్, అమిరిశెట్టి రాజ్ కుమార్, సత్రం రమేష్, గోపతి రాజయ్య, ఆకుల అశోక్ వర్ధన్, పచ్చ స్వప్న రాణి, ఆడే ప్రేమ్ సింగ్, బేర సత్యనారాయణ, దేగ బాపు, మోతె సుజాత, బైరం లక్ష్మి, స్వరూప రాణి, బొద్దున మల్లేష్, నల్ల రవి, బందెల రవి గౌడ్, బొప్పు కిషన్, బల్జపల్లి తిరుపతి మరియు తతిదరులు పాల్గొన్నారు

# జాతీయ రహదారిపై రాస్తారోకో



**తాండూర్, జులై 01(జనం సాక్షి ) :** ఉపాధి హామీ పథకం పేరు మార్చడాన్ని వ్యతిరేకిస్తూ సిఐటియు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తాండూర్ ఐబి జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. జిల్లా కార్యదర్శి దాగం రాజారాం మాట్లాడుతూ..మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి వి.బి.జి. రాంజీ పథకం గా పెట్టడం వ్యతిరేకిస్తూ పాత చట్టం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు,కేంద్రంలో ఉన్న బిజెపి మోడీ ప్రభుత్వం బీ.బీ.జీ రాంజీ పథకం చట్టాన్ని తీసుకురావడంతో ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉపాధి కూలీలకు నష్టం జరిగే విధంగా ఉన్నది పాత చట్టంలో ఉన్నటువంటి చట్టాలన్నీ ఈ నిర్ణయంతో రద్దవుతున్నాయన్నారు. పాత చట్టంలో ఉన్నటువంటి అన్ని చట్టాలను అమలు పరచాలని డిమాడ్ చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గం నాన్నయ్య, బొల్లం రాజేశం, జైనేని రాజయ్య, జై నేని భూమయ్య, స్వామి, రాంబాబు, సారయ్య మరియు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

- **బీఎల్వోల ఇంటింటి ఫారాల పంపిణీని పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్..**
- **ఎస్ఐఆర్ ఫారాలు అందుకున్న ఎమ్మెల్సీ రవీందర్ రావు, ఎమ్మెల్యే మురళి నాయక్..**



**మహబూబాబాద్, జూలై 01 (జనం సాక్షి):** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఓటరికి అవకాశం కల్పించాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అధికారులను ఆదేశించారు. బుధవారం మహబూబాబాద్ పట్టణంలోని కంబాలపల్లి గ్రామంలో బీఎల్వోలు ఇంటింటికి వెళ్లి ఎస్ఐఆర్ ఫారాలను పంపిణీ చేస్తున్న విధానాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఫారాల పంపిణీ, ఓటర్ల వివరాల నమోదు, అవగాహన కల్పన తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి అర్హులైన ఓటర్లకు ఫారాలను అందజేయాలని, ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పిస్తూ వారి సందేహాలను నివృత్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఓటరు జాబితా సవరణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిబంధనల ప్రకారం పని చేయాలని ఆదేశించారు. ఓటర్ల నుంచి అందిన ఫారాలను నిర్ణీత గడువులోగా స్వీకరించి, వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలు కూడా ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొని సరైన సమాచారం అందించాలని కోరారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసే కీలక ప్రక్రియ అని పేర్కొన్న కలెక్టర్, అధికారులు, బీఎల్వోలు పూర్తి బాధ్యతతో విధులు నిర్వహించాలని సూచించారు. అనంతరం మహబూబాబాద్ పట్టణంలోని 35వ వార్డులో ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్లకు ఎస్ఐఆర్ ఫారాలను సిబ్బంది అందజేశారు. జిల్లా వ్యాప్తంగా పక్కా ప్రణాళికతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, షెడ్యూల్ ప్రకారం అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి పూర్తి సమాచారం అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. అలాగే క్షేత్రస్థాయిలో సోషల్ మీడియా, ఇతర సమాచార మాధ్యమాల ద్వారా ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఈఆర్ఓ కట్టం చంద్ర రాజేశ్వర్ రావు, బీఎల్వో సూపర్వైజర్ జి. కవిత, బీఎల్వో పి. కనకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి ఒకరి ఆత్మహత్య

**చెన్నారావుపేట, జూలై 1( జనం సాక్షి):** పురుగుల మందు తాగి ఒకరు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని కాల్ నాయక్ తండాలో బుధవారం వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం మండలంలోని కాల్ నాయక్ తండాకు చెందిన భూక్య వీరు(36)తన భార్య మమతతో గత నెల 7 వ తేదీన గొడవపడి ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నం చేసుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు నర్సంపేట లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించి చికిత్స చేయించారు. అనంతరం ఇంటి వద్దనే ఉంటుండగా 25వ తేదీన వీరు మళ్లీ అనారోగ్యానికి గురయ్యాడు. కుటుంబ సభ్యులు నర్సంపేటలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకు వెళ్లగా పరిశీలించిన వైద్యులు వరంగల్ లోని ఎంజీఎం ఆసుపత్రికి తీసుకువెళ్లాలని సూచించడంతో కుటుంబ సభ్యులు ఎంజిఎం ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మంగళవారం సాయంత్రం మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుని తల్లి భూక్య కంసి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజేష్ రెడ్డి బుధవారం తెలిపారు.

## నిర్ణీత గడువులోపు ఓటరు గణన ప్రక్రియను పూర్తి చేయాలి

- **ఓటరు గణన కార్యక్రమంలో రాజకీయ పార్టీలు సహకారం అందించాలి**
- **జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్, బోర్ఖడే హేమంత్ సహదేవరావు**



**ములుగు ప్రతినిధి, జూలై 01(జనంసాక్షి) :** ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని, సవరణ ప్రక్రియ పారదర్శకంగా, ఎటువంటి సందేహాలకు తావులేకుండా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తెలిపారు. బుధవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంపై గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ప్రత్యేక సవరణ కార్యక్రమానికి సంబంధించి ఎన్నికల సంఘం ఇప్పటికే పూర్తి కార్యాచరణ ప్రణాళికను అందించిందని తెలిపారు. కార్యక్రమానికి సంబంధించిన ప్రతి దశను నిర్దేశిత సమయపట్టిక ప్రకారం అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఓటరు గణన ఫారాల పంపిణీ ప్రక్రియ ప్రారంభమైందని,ఈ కార్యక్రమాన్ని కేవలం బూత్ స్థాయి అధికారులు మాత్రమే ఇంటింటికీ వెళ్లి నిర్వహిస్తారని, రాజకీయ పార్టీలకు చెందిన బూత్ స్థాయి ఏజెంట్లు ఫారాల పంపిణీ చేయరాదని స్పష్టం చేశారు. జిల్లాలోని బూత్ స్థాయి అధికారులకు ఫారాల పంపిణీ, వివరాల నమోదు, తిరిగి స్వీకరణ వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ అందించినట్లు తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు బూత్ స్థాయి అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రక్రియ సక్రమంగా జరుగుతుందా లేదా అని పరిశీలించవచ్చని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియపై పరస్పర విశ్వాసం పెంపొందించేందుకు ప్రతి బుధవారం రాజకీయ పార్టీలతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సమావేశాల్లో వచ్చిన సూచనలు, అభ్యంతరాలను నమోదు చేసి అవసరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రత్యేక సవరణ కార్యక్రమం షెడ్యూల్ ప్రకారం జూన్ 15 నుంచి జూన్ 24 వరకు సన్నాహక కార్యక్రమాలు, శిక్షణ పూర్తయ్యాయని తెలిపారు. జూన్ 25 నుంచి జూలై 24 వరకు బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి ఓటరు గణన కార్యక్రమాన్ని నిర్వహిస్తారని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియను జూలై 24లోపు పూర్తి చేస్తామని తెలిపారు. ఓటర్ల సంఖ్య అధికంగా ఉన్న కేంద్రాలను పునర్వ్యవస్థీకరించి కుటుంబ సభ్యులందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురిస్తామని, అనంతరం జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు, సవరణల దరఖాస్తులను స్వీకరిస్తామని తెలిపారు. ప్రజలు, రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయడానికి పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి, ఆర్డీఓ కృష్ణవేణి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కుషీల్ వంశీ, ఏఈఆర్ఓ తహసిల్దార్ విజయ భాస్కర్, ఎన్నికల సిబ్బంది, వివిధ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ జర్నలిస్టులకు అండగా టియుడబ్ల్యూజే (ఐజెయు)

- **గంగారంలో భారీగా సభ్యత్వ నమోదు**



**గంగారం జూలై 1 (జనం సాక్షి) :** గంగారం, తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ టియుడబ్ల్యూజే ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజెయు) అనుబంధ సంఘం ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా గంగారం మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం బుధవారం ఉత్సాహంగా ప్రారంభమైంది. మండలంలోని ప్రింట్, డిజిటల్ మీడియా జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సభ్యత్వం తీసుకున్నారు. గ్రామీణ ప్రాంత జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి టి,యు,డబ్ల్యూ,జే వేదిక కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి టి,యు,డబ్ల్యూ,జే జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గాడిపెల్లి శ్రీహరి, స్టేట్ కౌన్సిలు సభ్యులు శ్రీనివాస్, హాజరై సభ్యత్వ నమోదును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి రావుల ప్రశాంత్, గూడూరు, కొత్తగూడ, యాకంబ్రం, సల్మాన్, వెంకటేష్, కర్ణాకర్ రెడ్డి, స్థానిక పత్రికా విలేకర్ అశోక్, భరత్, దేవేందర్, శ్రీధర్, సంతోష్, శేఖర్, రవీందర్, ఎస్కే లతీఫ్, భార్గవ్, సురేష్, ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ గురుకులాల్లో అధ్యాపక, ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం



**ఆత్మకూర్/ దామెర జూలై 1 (జనం సాక్షి):** ఉమ్మడి వరంగల్ జిల్లాలోని బీసీ గురుకుల విద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక, ఉపాధ్యాయ పోస్టులను తాత్కాలిక పద్ధతిలో భర్తీ చేసేందుకు దరఖాస్తులు ఆహ్వాని స్తున్నట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రాంతీయ సమన్వయాధికారి మోతె రాజ్ కుమార్ ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు. పాఠశాల కళాశాల లో బోధించు ఉపాధ్యాయుల పోస్టులకు కనీస విద్యార్హత పీజీతో పాటు బీఈడీ లో 55% పైన ఉత్తీర్ణత ఉండాలి. మొత్తం 18 ఖాళీలు ఉన్నాయి. తెలుగు-2, ఆంగ్లం-2, గణితం-3, ఫిజిక్స్-3, కెమిస్ట్రీ-2, బోటనీ-2, జువాలజీ-2, సివిక్స్-1 ,ఎకనామిక్స్ -01 ఖాళీలు ఉన్నాయన్నారు. పాఠశాల స్థాయిలో మొత్తం 20 ఖాళీలుండగా తెలుగు-01, హిందీ -01, ఆంగ్లం - 2,గణితం- 6, ఫిజికల్ సైన్స్ - 05 , బయో సైన్స్ - 03 , సోషల్ -02 యన్నారు. అభ్యర్థులు జూలై 6 వ తేదీ సాయంత్రం 4 గంటల లోపు ధ్రువపత్రాలతో కూడిన దరఖాస్తులను ఉమ్మడి వరంగల్ జిల్లా బీసీ గురు కులాల ప్రాంతీయ సమన్వయాధికారి(ఆర్సీఓ) కార్యాలయంలో అన్ని పని దినాల్లో ప్రత్యక్షంగా సమర్పించాలని సూచించారు.దరఖాస్తు ఇచ్చిన అభ్యర్థులను డెమో లో మెరిట్ ద్వారా సెలెక్ట్ చేయబడునని తెలిపారు. వరంగల్ జిల్లా అయితే 8978808436, హనుమకొండ జిల్లా - 9989603070, భూపాలపల్లి జిల్లా - 8688504616, ములుగు జిల్లా - 6302031220, జనగం జిల్లా - 9052899229, మహబూబాద్ జిల్లా - 7989949221 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

# వివాహిత హత్య కేసులో భర్త అరెస్ట్



**కాటారం, జూలై 1 (జనం సాక్షి ) :** గత నెల తేది 29 రోజున ఇబ్రహీంపల్లి గ్రామం లో జరిగిన రాజమని ఏ రజిత హత్య కేసులో నిందితుడు అయిన ఆమె భర్త మంతెన సత్యం వయస్సు 43 ను ఈరోజు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు, కాటారం డిఎస్పి సూర్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం ఇబ్రహీంపల్లి గ్రామానికి చెందిన మంతెన సత్యం కు రాజమని ఏ రజిత తో గత 14 సంవత్సరాల క్రితం వివాహం అయినది. వారికి ఒక కూతురు రవళి (13) సంవత్సరాలు ,కుమారుడు మాన్విత్ (9) సంవత్సరాలు కలరు. భార్య భర్త ల మధ్య తరచుగా గొడవలు జరిగేవి, భార్య ఇతరులతో అక్రమసంబంధం పెట్టుకొని తనని కావాలని దూరం పెడుతుందని కోపం పెంచుకొని తన ఇంట్లో ఉన్న కత్తి తో కిరాతకంగా భార్యను మెడ పై కోసి హత్య చేసి పరారీలో ఉన్న ఆమె భర్త మంతెన సత్యంను ఈ రోజు హత్యకు ఉపయోగించిన కత్తి హత్య చేసిన రోజు ధరించిన దుస్తులను తీసుకొని అవి ఎక్కడైనా పడేసి పారిపోదామని బస్సుకోసం బయ్యారం వైపు నుండి భూపాలపల్లి-కాటారం ప్రదాన రహదారి వైపు వస్తున్న అతడు పోలీసు వారిని చూసి పరిగెడుతుండగా కాటారం సిఐ నాగార్జునరావు సిబ్బంది తో అతనిని పట్టుకొని పంచుల సమక్షంలో నేరం చేయడానికి ఉపయోగించిన కత్తి మరియు ఇతర సామగ్రిని స్వాదీన పరుచుకొని, నిదితుడు సత్యం ను న్యాయస్థానం నందు హాజరు పరచడమైనది, అని డి.ఎస్.పి సూర్యనారాయణ రావు తమ కార్యాలయం నందు తెలిపారు. ఇట్టి కేసుని త్వరగా ఛేదించిన సీఐ నాగార్జునా రావు కాటారం, ఎస్సై సిహెచ్ శ్రీనివాస్, మరియు సిబ్బందిని అబినందించారు.

## నూతన మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బి.ప్రవీణ్ కుమార్ బాధ్యతలు స్వీకరణ



**నూగూర్ వెంకటాపురం జూలై 01(జనం సాక్షి):** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రం లో నూతన ఎంపిడి ఓ గా బి ప్రవీణ్ కుమార్ బాధ్యతలు స్వికరించారు. మండల పంచాయతీ అధికారి గా ఉన్న బొగ్గ నారాయణ ఎంపిడి ఓ గా అదనపు బాధ్యతలు నిర్వహించడం జరిగింది. నూతన ఎంపిడివో బాధ్యతలు స్వికరించిన బి ప్రవీణ్ కుమార్ కి కార్యాలయం సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్బంగా అయన సిబ్బంది తో మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు పా రదర్శకంగా, వేగవంతం గా అందించేందుకు సమిష్టిగా కృషి చేయాలని సూచనలు చేశారు.